Regd. No. H/NL 18 పదిపైసలు శుక్రవారం 22-11-74

కాసా +
చెందామందుసేవించండి, ఆయాసము చెంటనే నివారణయగును. కళ్ళె ఫ్రీగా శె గి పో యి హాయిగా నుండును.
ఇసినోఫిలియా కు బాలామందిది. వ్యాధిని శాశ్వతముగా నివారించి శరీరమునకు బలమునలిగించు అత్యుత్తమ ఔషధము వెల: 200 మి లి రు 4-75
వి. యస్. ఫార్మా
రాయాజీపేటి - నెల్లూరు

శ్రీకాళహస్తి

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 46 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 47

నెల్లూరు శ్రీ లీలామహల్ లో
22-11-74 శుక్రవారం నుండి
మ్యాట్నీతో ప్రారంభం

Rider on the Rain
రైడర్ ఆన్ ది రైన్

చార్లెస్ బ్రాన్సన్, మార్లెన్ జొబర్ట్ నటించిన కలర్ చిత్రం.

కృష్ణాపట్నం రేవు ఈతరంలోవస్తుందా?

మంత్రి మునుస్వామికి రేవునుచూచేవ్యవధిదొరకలేదు!

(మా విలేఖరి)

కృష్ణాపట్నం సందర్శనార్థం చేపల, రేవుల మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి 18 తేది మధ్యాహ్నం వేంచేస్తున్నారని పత్రికలవాళ్లం ఆదరాబాదరా బయల్దేరాం. సాక్షాత్తూ మంత్రిగారే వస్తున్నారు కదా, మన కృష్ణాపట్నానికేమైనా మోక్షం లభిస్తుందేమోననే ఆశ మాకు! సాయంకాలం 4 నుంచి రాత్రి 10-30 దాకా ఆ గెస్టుహవున్ వరండాల్లో పడిగాపులు కాచాము; కళ్ళలో వత్తులు వేసుకొని ఎదురుచూచాము. కండ్లేరు అవతల వెలుగుతున్న ఆకాశదివ్వలు ఆశాదీపాలుగా కనిపించాయి; ఆ సంబరం పూర్తిచేసుకుని స్టీమ్‌లాంచ్‌లో మంత్రిగారు కండ్లేరుమీద విహరిస్తూ కృష్ణాపట్నం చేర్తారన్నారు. పదిన్నరకు మంత్రిగారు రాకేదుకాని, మంత్రికారొకటివచ్చి శ్రీవారు రావడం లేదహో అని దండోరావేసి చక్కాపోయింది.

5ఏ ప్రణాళికలో 50 లక్షలు- ఈఏడు 140వేలు కేటాయింపు

పాపం, అగాధాంధకారంలో, వేళకాని వేళలో పోర్టాఫీసర్లు ఒక పడవేసుకుని విరుదాటి మంత్రిని దర్శించుకున్నారు.

రాష్ట్రంలోని ఏడు చిన్నరేవుల్లో కృష్ణాపట్నం ప్రధానమైంది. వనిగట్టుకుని హైదరాబాదు నుంచి వచ్చిన రేవులమంత్రికి ఊరూరా స్వాగతసత్కారాలు, విందుభోజనాలు అందుకోడానికి అరగించడానికి వ్యవధి వుండిందికానీ, ఈ ముఖ్యమైన రేవును సందర్శించేందుకు తీరిక దొరకలేదు. ఇదీ మన మంత్రివుంగవుల వరస!

సరే; అదటుంచండి. మంత్రిగారిని దర్శించుకోకుంటే పీడాపోయెకానీ, కృష్ణాపట్నంలో తీరిగ్గా పోర్టాఫీసర్లు వగైరాల్తో మాట్లాడే అవకాశం పత్రికా విలేఖర్లకు కల్గింది; కృష్ణాపట్నం మంచి చెడులు, లాభనష్టాలను గురించి సమగ్రంగా తెలుసుకోగల్గాము.

మన దురదృష్టమే అనండి, ఏలినవారి అసమర్థత అనండి- ఒక పారిశ్రామిక కేంద్రంగా విలసిల్లవలసిన కృష్ణాపట్నం ఎదుగూబొదుగూ లేకుండా, కాలాతరవాల్లేకుండా వుండింతకాలం! దరిద్ర

కారవ 7వ పేజీలో



ను-స్పార్టిన్

అతి తక్కువధరలో అన్ని ముఖ్యమైన సూక్ష్మ పోషకపదార్థములు సమపాళ్ళలో కలిగియున్న మిశ్రమ ఎరువు

"ను-స్పార్టిన్" దేశమంతటా రైతు సోదరులచే వాడబడి మన్ననలందుకొన్నది.

"ను-స్పార్టిన్" మీ పంట లన్నింటికి ముఖ్య పోషక పదార్థ ఎరువు

"ను-స్పార్టిన్" మీరు భూమిమీద వేసిన రసాయన ఎరువులను సమపాళ్ళలో మొక్కలకు అందునట్లుగా చేసి మొక్కలు ఆరోగ్యముగా పెరుగుటకు సహాయకారి

"ను-స్పార్టిన్" మొక్కలకు రోగ నిరోధకశక్తి నిచ్చును.

"ను-స్పార్టిన్" పువ్వు, పిందె రాలిపోకుండా కాపాడి పంట సకాలములో తయారగునట్లుగాచేసి అధికదిగుబడి నిచ్చును.

"ను-స్పార్టిన్" వరి, మిరప, చెరకు, పొగాకు, పసుపు, ప్రత్తి, వేరుశనగ, ద్రాక్ష, నిమ్మ, నారింజ మరియు అన్నిపంటలు అధిక దిగుబడులనిచ్చు ముఖ్య పోషకపదార్థముల మిశ్రమ ఎరువు.

తయారుచేయువారు:

స్వాతి ఇండస్ట్రీస్ (ప్రై) లిమిటెడ్

బాంద్రా - బొంబాయి - 400050

ఆంధ్రప్రదేశ్‌కు పంపిణీదారులు

స్వాతి సేల్సు కార్పొరేషన్
పాపయ్యవీధి - గాంధినగరం.
విజయవాడ-3.

నెల్లూరుజిల్లాకు
సాగర్ ఫర్టిలైజర్సు
15/567- వినాయకసినిమాహాలు ఎదుట
ట్రంకురోడ్డు - నెల్లూరు.

వేప ఎరువు

వరి, నిమ్మ, మిరప వగైరాలకు ఎరువులుగా వాడదగిన శ్రేష్ఠమైన వేపగింజల, వేపకాయలపిండి తయారుచేయువారు

శ్రీ విజయలక్ష్మీ మిల్లు

(బస్ ఫ్యాక్టరీకి తూర్పువైపు)

శెట్టిగుంటరోడ్డు - నెల్లూరు.

ఫోన్ నెం. 258.



శ్రీ పోతుల రంగారావు

బి. ఎస్ సి.

పార్ట్‌నర్ :

ఇండియా ఆయిల్సు అండ్ ఫెర్టిలైజర్సు కార్పొరేషన్ నెల్లూరు;

భారత్ లీఫ్ టొబాకో కంపెనీ టంగుటూరు.

ఆయిల్ తీసిన తవుడు, వర్జీనియా పొగాకు వ్యాపారాభివృద్ధి నిమిత్తం ఇంగ్లండ్, బెల్జియమ్, ఫ్రాన్స్, ఇటలీ, స్విట్జర్‌ల్యాండ్, వెస్టు జర్మనీల్లో పర్యటించడానికి 20-11-74 న మద్రాసునుండి బయల్దేరివెళ్ళారు.

రంగారావుగారికి మా హార్దికాభినందనలు

—మిత్రులు

Nellore Reading Room &
Macleans Library

Ball badminton Tournament

Nellore District Only

(Fives Only)

Entrance fee Rs. 10/-

VENUE : V. R. C. Ground

Last date for Entries : 7-12-74

Draws on : 9-12-74

Date of Commencement 13th Dec. 74.

No Boarding and Lodging

PRIZES

Winners : A Purse of Rs. 400

Runners : A Purse of Rs. 300

Special Prize for Best Player :
A Purse of Rs. 50


Entries to be addressed to:

D. Radhakrishna Reddy

Nellore Reading Room and Macleans Library

Opp : SIMLA CAFE

Trunk Road — NELLORE.



వివాహమునకు—ముందు—వెనుక పోయినయవ్వనమును తిరుగా పొందండి!

మీవ్యాధి ఏరకమైననుదిగులుపడవద్దు. పురుషత్వంతక్కువ ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్ఖలిత శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్ఖలితం మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైనతర్వాత నిరుత్సాహంకలుగుట యిటువంటి గుణములుగలవారు శృంగార రహస్యనిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరి కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, (మదీనా వాచ్‌కంపెని ప్రక్కన) 16/271, ట్రంకురోడ్డు—నెల్లూరు

జమీన్ రైతు

శ్రీ ఆనంద కార్తీక శుద్ధ అష్టమి
22-11-1974 శుక్రవారం

మన స్కూళ్లు

కావలి మునిసిపల్ పాఠశాలల దుస్థితిని గూర్చి మా విలేకరి వ్రాసిన వృత్తాంతాన్ని ఈ సంచికలోనే వేరొకచోట చదువుతారు. అరుంధతీయపాలెంలో స్కూలుకు రెండంకణాల భవనం; 80 మంది పిల్లలు; అందులో ఐదుక్లాసులు జరుగుతున్నాయట. అది బడో, బందెల దొడ్డో మీరే వూహించుకోవచ్చు.

అది ఒక్క కావలిస్కూళ్ళ స్థితికాదు; ఈ విధంగా దౌర్భాగ్యస్థితిలోవున్న స్కూళ్లు కోకొల్లలు. స్కూళ్ళ సంఖ్య పెరిగింది; ఊళ్ళలోనేకాదు, హరిజన వాడల్లో, అరుంధతీయపాలెంల్లోకూడా స్కూళ్ళు వెలిశాయి. పిల్లలు లేకపోయినా, రాకపోయినా; ఉపాధ్యాయులు పాఠమైనా రాకపోయినా;బడికి గుడిసెమాత్రవువసతి వున్నా లేకపోయినా స్కూళ్ళుమాత్రం వున్నాయి! కంటికి కాకపోయినా, కాగితం మీదైనా కనపడే స్కూళ్ళు కూడా వుంటాయి పిల్లలకోసం, చదువుకోసం స్కూళ్ళు అనేది కాకుండా; సంఖ్యకోసం, ప్రగతి ప్రగల్భాలకోసం, ఓట్లకోసం పాఠశాలలు అవతరించడంగా కనపడుతుంది. ఇది విడ్డూరమైన విమర్శేమీకాదు; వాస్తవమైన విషయం!

స్కూళ్ళకు స్వంత భవనాలు లేకపోతే ఫరవాలేదు; బాడుగకొంపలైనా అనువైన వైతే చాలు. ఆ అదృష్టానికి మన ప్రాథమిక పాఠశాలలు నోచుకోలేదు. పశువులు వుండడానికికూడా పనికిరాని అనారోగ్య శిథిల గృహాలు మన పాఠశాలల దివ్యభవనాలు! ఇంటికి పైకప్పువుండదు; చినుకులు పడితే స్కూలుండదు. ఇంటికి పట్టిగోడలుకూడా వుండవు; వున్నా పెచ్చులూడి విరిగి మీదపడే విధంగా వుంటాయి. స్కూలు పరిసరాలు, ముఖ్యంగా హరిజన అరుంధతీయపాలెములలోని స్కూళ్ళు, అపరిశుభ్రమైన పరిసరాల్లో మురికికూపాల్లో, దుర్గంధ భూయిష్టమైన వాతావరణంలో వుంటున్నాయి. మోకాటిలోతు దుమ్ములోనో, చిత్తడిచిత్తడిగా వుండే నేలమీదనో పిల్లలు కూర్చోవలసి వుంటుంది. బోర్డు, చాక్‌పీసులు లేకపోతే పోయాయి; అయ్యవారు కూర్చోడానికికూడా బల్ల వుండదు. ఇటువంటి చోట్ల ఉపాధ్యాయుడెట్లా పని చేస్తాడు? ఎట్లా చదువు చెప్తాడు? చెప్పడంలేదని ఎవరైనా ఎట్లా అడుగుతారు?

హైస్కూళ్ళ స్థితి ఇంతకంటే మెరుగుగా వుందని మేమనుకోము. పశువుల కొట్టాల్లో, గొర్రెలసాలల్లో వసతులుగా గలిగిన హైస్కూళ్ళున్నాయి. కనీస సౌకర్యాలు, పరికరాలులేని హైస్కూళ్ళున్నాయి. తగినంతమంది విద్యార్థులులేని స్కూళ్ళువున్నాయి. అధ్యాపకులు పోయి కాపురం చేయలేని స్కూళ్ళున్నాయి. ఇవన్నీ పోటాపోటీలకో, పలుకుబడికో, వ్యక్తుల ఆధిక్యతకో వెలిసిన స్కూళ్ళేకాని, చదువుకోసంమాత్రంకాదు. రద్దుకాదగినవి దాదాపు సగమైనా వుంటాయని జి. ప. అధిపతులే అన్యత్రా చెప్పడం చెప్పుకుంటూ వుంటారు.

స్కూళ్ళ పరిస్థితులనుగూర్చి విచారణ జరిపించడం; వాటి సక్రమ నిర్వహణకు చర్యలు తీసుకోవడము అవసరం. వసతులులేని, దుస్థితిలో దౌర్భాగ్యస్థితిలో వున్న, అనవసరమైన, నిర్వహించ వీలులేని స్కూళ్ళను రద్దుచేసి; అవసరమైనవాటిని సక్రమంగా సమర్థంగా నడపడం ప్రయోజనకరంగా వుంటుంది. చదువు చెప్పించకపోయినా, పిల్లలను పశువులుగాగాక పిల్లలుగా చూడడం ప్రభుత్వ కనీసవిధి!

జనవాణి

ప్రకటనలఆర్భాటమేనా?

వ్యవసాయశాఖ వారి ప్రకటనలు చూస్తుంటే కడుపు నిండిపోతుంది; వానివాని కొఱ్ఱప్పటికి కడుపు మండిపోతుంది. యూరియాకొరత వచ్చేసరికి కాంప్లెక్సు ఎరువులం స్తాకన్నట్లు దెప్పిదైన్యదుగారోక ప్రకటనచేశారు. అయినా ఇంతదాకా కళ్ళబడలేదు. ఎప్పుడిస్తారు; ఎక్కడిస్తారు; ఎట్లా ఇస్తారు? పరమాత్ముడికే ఎరుక! నవంబరు దాటితే మొగ్గొలుకుకు అవసరం కదా? పోనీ ఇప్పుడిచ్చినా రాబోయే అవసరాలకు నిల్వచేసుకో-చ్చునుకుంటే ఆ ఆశ కనబడ్డమేలేదు.

అధికార్లు చేసే ప్రకటనలు అమలుకాకపోతే, ఇక ప్రభుత్వ మీద ఏం నమ్మకముంటుంది?

లేబూరు —ఎం. సుబ్బరామరెడ్డి

★

‘లెక్కలు చూస్తున్నాం’!

జి. ప. హైస్కూళ్ళలో దాదాపు ఆరేడేళ్ళ తాత్కాలిక ఉపాధ్యాయులుగా పనిచేసి, సర్వీసునుండి తొలగింపబడ్డవారు చాలామంది వున్నారు. వారికి పనిచేసిన కాలంలో యూనైటెడ్ డి. ఎ. రావల్సివుంది. నేనుకూడా అట్లాంటి మాజీ తాత్కాలికోపాధ్యాయుణ్ణే. ఆ డి. ఎ. కోసం ఎన్నిసార్లు జి. ప. కార్యాలయానికి ప్రదక్షిణాలు చేశానో లెక్కలేదు; ఎన్ని దరఖాస్తులు సమర్పించుకున్నానో లెక్కలేదు. ఎప్పుడు అడిగినా ఒకటే జవాబు — “లెక్కలు చూస్తున్నాం” అంటారు. బోడిలెక్కలు, ఎంతకాలం చూడాలి? ఉద్యోగాలూడగొట్టి ఇళ్ళకు సాగనంపిందిగాక మళ్ళీ ఇదొక శిక్ష. ఇంత రెడ్‌టేపిజం అయితే ఎట్లాగండీ?

నెల్లూరు —సాదు కృష్ణప్రసాద్

★

పేదలను మింగుతున్న కొత్త జూద రాక్షసి!

ముసుపు కాటన్ మార్కెట్టుండేది; ఆ జూదవ్యసనంలో ఎన్ని కాపురాలు నాశనమయ్యాయో లెక్కలేదు. ఇప్పుడు కొత్తగా ‘వర్లీ’ అనే జూదరాక్షసి అవతరించింది. కొత్త అంటే, నిన్నమొన్న అనికాదు; దాదాపు ఐదేళ్ళుగా అది నెల్లూరులో రాజ్యం చేస్తూంది. ఇటీవల మరీ విజృంభించి పేదసాదలను కబళించేస్తూంది.

ఈ వ్యాపారం జరిపేవారు టౌన్లో దాదాపు 50 మందిదాకా వున్నారు టౌను పరిసరప్రాంతాల్లో రోజుకు ఎంతలేదన్నా 40, 50 వేలరూపాయల జూదం జరుగుతున్నట్లుంది. అందరూపేదలే! రిక్షావాళ్ళు. కూలినాలీ చేసుకుబ్రతికేవారు ఎక్కువగా ఈ వ్యసనానికి బానిసలవుతున్నారు.

ఈ జూదం బహిరంగంగానే జరుగుతూంది. ఆ మధ్య పోలీసు కొన్ని దాడులు జరిపిందని, 4 లేది తర్వాత ‘వర్లీ’ జరగదని అన్నారు, రెండుమూడు రోజులు కొంచెం మందగించింది. కాని మళ్ళీ యథాప్రకారం వుంటూంది. కారణమేమిటో ఎవరైనా ఊహించుకోవచ్చు



చిరంజీవ!

19 తేదీ 57 వ జన్మదినోత్సవాన్ని జరుపుకున్నది ప్రధాని ఇందిరాగాంధీ. ఉత్సవాలు, సభలు, పూలదండలు, అభినందనాలు ఏమీలేదు; అజ్ఞాతంగా జరుపుకున్నది.

మనదేశ పరిస్థితులకు ప్రధానిగా వుండతగినామె అనేపేరు తెచ్చుకున్నది ఇందిరా గాంధీ. పురాణ, చారిత్రక వీరనారీమణులు కత్తిపట్టి యుద్ధాలుచేసి ఖ్యాతిపొందారు. ప్రజాహృదయాలను చూరగొనే అపూర్వతంత్రంతో, మేధాశక్తితో, కనపడని శౌర్యంతో ఓటు ఆయుధంతో శత్రువులను తునుమాడి వీరనారి అనిపించుకున్నది ఇందిరాగాంధీ. ఎంత వివాదాస్పదురాలో, అంత సమర్థవంతురాలని పించుకొంటున్నది.

ఆమె జన్మదినోత్సవ సందర్భంలో చిరంజీవ అందాము!

★ ★ ★ ★ ★ ★ ★ ★

అమాయకులను, నిరుపేదలను కొల్లగొట్టుతున్న అమ్యూజ్‌మెంటు పార్కును నెల్లూరీయులు తరిమికొట్టారు కాని దానికంటే నీచమాదిరి వ్యాపిస్తున్న ఈ వర్లీ భూతం అంతకంటే చిన్న దేమీకాదు. ముఖ్యంగా రెక్కాడితేకాని డొక్కాడని కార్మికులు ఈ మోజులోపడి నాశనమవుతున్నారు. పోలీసు కళ్ళుమూసుకునివుంటే ఈ దెయ్యం ఇంకా విజృంభించి విపరీత పరిణామాలకు దారితీస్తుంది.

—వ్యథితహృదయుడు

నడిరోడ్డులో దీప స్తంభాలు

ట్రంకురోడ్డుకు తూర్పుతట్టు ప్రవహిస్తుండిన మద్రాసుకాల్వను మూసి, రోడ్డు వెడల్పుచేశారు. బాగనేవుంది, కానీ రెంటు స్తంభాలుమటుకు అట్లాగేవదిలేశారు. కాల్వవున్నప్పుడవి రోడ్డుప్రక్కగా వుండేవి; ఇప్పుడు నడిమధ్యకొచ్చాయి. వాటికే మెర్క్యురీ దీపాలు తగిలించారు. జనసమ్మర్దం బాగావుంటే వి. ఆర్. కాలేజి నుండి గాంధీవిగ్రహందాకా రోడ్డుమధ్యలో ఈదీపస్తంభాలు వుండడంవల్ల ట్రాఫిక్‌కు ఇబ్బందిగా వుంది; అడపాదడపా లారీలు బస్సులు ఆ స్తంభాలతో సరసాలాడ్డమూ జరుగుతూంది.

దీపస్తంభాలు రోడ్డుమధ్యలోవుండడం వల్లవచ్చే సౌకర్యమేమిటో అర్థంకావడం లేదు. ఒక్కో స్తంభానికి రెండేసి బార్ లైట్లుంటాయి. వాటిని రోడ్డుకు ఇరుప్రైపులా చెరొకటి వేయిస్తే ప్రమాదాలు తగ్గుతాయి! వెలుతురూ బాగుంటుందికదా!

నెల్లూరు —కె. ఆర్. వేపకొమ్మ

నేటివిధానాన్ని ఇందిరాగాంధీ, కమ్యూనిస్టులు కాపాడలేరు- రేపటివిధానం రావడానికి ఒక్క- జయప్రకాష్ సాహసం చాలదు!

జయప్రకాశ్ ఉద్యమం రక్తికట్టినది. ప్రస్తుతందేశంలో వలామణిలోవున్న రాజకీయ-సామాజిక-ఆర్థిక వ్యవస్థ అనండి, తరహా అనండి, విధానమనండి అనేకదోషాలకు మూలకారణమైనది. దీని స్థానంలో మరొకటివచ్చి, పరిస్థితి చక్కబడితే ప్రజలు సుఖపడతారు. గట్టిగా ఆ ప్రయత్నానికి జయప్రకాశ్ పూనుకుంటే తన స్వధర్మాన్ని ఆయన పాలిస్తాడు.

ఆ ట్టి పూనిక ప్రశస్తమైనదని, నేడు కాకుంటే రేపైనా, మన ప్రధానమంత్రి భావిస్తే, నిస్సంకోచంగా ఆమె ఈ పూనికకు తోడ్పడుతుంది.

దేశంలోవుండే పార్టీలన్నిటిలో, సర్వోదయంలో, అట్టి పూనికకు అనుకూలురున్నారు, విరోధులున్నారు. అనుకూలురు దీని ఈవలకువచ్చి అంతాకలిసి కొత్త రాజకీయ సంస్థను నిర్మాణం చేసుకోవలెను. విరోధులంతాకూడి సహజంగా దీనిని విరోధిస్తారు. ఈ రెండు శక్తులమధ్య జరిగే పోరాటంలో అనుకూలురగెలిస్తే, సామాన్యప్రజలు సుఖపడతారు. విరోధులుగెలిస్తే సంపన్నులు సుఖపడతారు; వారు అనుభవించగా మిగిలింది మిగిలినవారికి దక్కుతుంది.

జయప్రకాశ్ ఉద్యమం చివరికా విధంగా రూపొందడానికి సమయం పడుతుంది. అందుకై కృషిచేయడం దేశీయులందరి ధర్మం. ఎవరు ఏవైపుచేసినా, పోరాటం

□□ చుండి జగన్నాథం □□

అహింసాయుతంగా జరుగుతుంది గనుక అందరికీ హాయిగా వుంటుంది.

బీహారులో జరిగిందీ, జరగబోయేదీ నిమిత్తమాత్రం. అసలైన సమస్య మూలకారణాలను తొలగించడం. ఉదా: ఎన్నికలలో యోగ్యుడు, సమర్థుడు నెగ్గలేడు గనక అవి నిష్ప్రయోజకమైనవి. రావున, ఇప్పటి ఎన్నికల పద్ధతికి కాలదోషం పట్టింది. ఇప్పటి ఎన్నికలలోనే అవినీతి పుట్టుకొస్తున్నది. అవినీతికి అవే గంగోత్రి. అవిపోయి, వాటి స్థానే మంచి పద్ధతి రావలెను.

ఎన్నికలలో యోగ్యులు గెలవంగానే సరిపోదు. ఎన్నికలు మంచిగా నడిస్తే, జనసంఘాలా యోగ్యులే వస్తారు. కన్సర్వేటివ్ యోగ్యులా రాడికల్ యోగ్యులా ఎవరు అధికారంలోకి వస్తారు అనే ప్రశ్న రానే వస్తుంది. అందువలన రాడికల్ శక్తులు కలిసి నేటినుంచీ ఒక బలమైన అర్గనైజేషన్ ఉద్భవించేట్లు చేయవలెను.

ఇప్పటి విధానాన్ని ఇందిరాగాంధి రక్షించలేదు; కమ్యూనిస్టులు దానిని కాపాడలేరు. రేపటి విధానం రావడానికి

—కొరవ 8వ పేజీలో

"మళ్ళీ అడగండి-కార్డులులేవు"

నెల్లూరు టెలిఫోన్ వాడకందార్లకు ఈశిక్ష ఇంకెంతకాలం?

నెల్లూరులో టెలిఫోన్ల సంఖ్య ఎంతగా పెరిగిపోతున్నదో, సౌకర్యం అంతగా తగ్గిపోతున్నది. ఒకేడుకాదు, రెండేళ్ళుకాదు; కలకాలం ఈ విధంగా అవస్థపడడం ఎట్లాసాధ్యం? ఈ అసౌకర్యాన్నిగూర్చి వ్రాస్తూనేవున్నాము; ఆ వ్రాతలన్నీ అరణ్యరోదనాలే అవుతున్నాయి. ప్రతి టెలిఫోన్ వినియోగదారూ విసిగి వేసారిపోతున్నాడు; కాని ఒకనాటికీ విముక్తి కనపడదు. ప్రభుత్వమనేది ఇంత చెవిటిది, గుడ్డిది అయితే ప్రజలేమిచేయాలి? ప్రతిదానికీ బీహార్ ఉద్యమం వంటిది రావలసిందేనా? చావుకు పెడితేకాని లంఖణానికిరాదా?

నెల్లూరుకు ఆటోమేటిక్ ఎక్ఛేంజి ఎప్పుడో రావలసింది దానికి అతీగతీ కనపడడంలేదు. స్థలసేకరణ జరిగి ఎన్నో ఏళ్ళు అయింది; బోర్డు తగిలించికూడా రెండుమూడేళ్ళయింది. కాని భవనానికి నిధులు మంజూరుకాలేదు; అదేమంటే ఆటోమేటిక్ ఎక్ఛేంజికి అవసరమైన పరికరాలు తయారయ్యేటప్పటికి భవనం తయారైపోతుందంటారు. ఏది తయారవుతుందో ఏమో; టెలిఫోన్ పెట్టుకోవడం పాపమనే అభిప్రాయం ఏర్పడిపోయింది.

ఆటోమేటిక్ ఎక్ఛేంజి సంగతి దేవుడెరుగు; వున్నదైనా సమర్థవంతంగా పని చేస్తుంటే సంతోషించవచ్చు. కాని అదీ అధ్వాన్నస్థితిలోవుంది; అలుదరగావుంది.

యథార్థవాది

ఇందులో చాలినన్ని వసతులు, పరికరాలు కల్పించలేకపోవడం పోస్టల్‌శాఖ లోపమైతే వున్నవాటితోనైనా సక్రమంగా పనిచేయకపోవడం సిబ్బంది తప్పనవలసివస్తున్నది. ఎక్ఛేంజినుంచి ఎంతసేపటికీ జవాబుండడంలేదు; చెడిపోయింది, బాగుండేదికూడా తెలియడంలేదు. కొట్టికొట్టి, విసుగుబుట్టి ఇదేమయ్యా అని అడిగితే అవరేటర్ల

—కొరవ 11వ పేజీలో

70 ఏళ్లనాటిమాట

రచ్చకెక్కిన కావలిస్కూలు

చదువుసంధ్యలకు సంబంధించి మన మొట్టమొదటి నెల్లూరుజిల్లా కాన్ఫరెన్సు ఎందువల్లనో అంతలోతుకుపోయి సమగ్రంగా చర్చించలేదనే అనాలి. అనాటి పాఠశాలలు, వాటి స్థితిగతులు, విద్యావిధానం, దాని లోటుపాట్లు వగైరా అంతా లసుహర్చి విస్తారంగా చర్చించడంకాని, తీర్మానాలు చెయ్యడంకాని జరగలేదు. మూడురోజుల సమావేశాల్లో మొత్తం 35 తీర్మానాలు ప్రతిపాదింపబడి, ఆమోదింపబడితే, వాటిలో విద్యకు సంబంధించినవి రెండంటే రెండే!

నెల్లూరు ఎ. బి. ఎం. పర్శిమిషనరీ ఎ. హెచ్. కర్టిస్ ఒక సుదీర్ఘ తీర్మానం ప్రవేశపెట్టారు. దేశవ్యాప్తంగా ప్రాథమిక విద్యను ఉచితంగా బోధిస్తూ, క్రమేణా నిర్బంధవిద్యావిధానాన్ని అమలుజరపాలని; బాలబాలికల సెకండరీ, హయ్యర్ విద్యాభివృద్ధికి ఎక్కువ నిధులు కేటాయించాలని; వెనుకబడిన, బలహీనవర్గాల విద్యావ్యాప్తికి రాత్రి పాఠశాలలు, స్కాలర్‌షిప్పులు వగైరాలు ఏర్పాటుచెయ్యాలని; వ్యవసాయంలోను, వ్యాపారంలోను సాంకేతికవిద్యను గరిపే సెంట్రల్ టెక్నికల్ స్కూళ్ళను ప్రతిజిల్లాలోను స్థాపించాలని ఆ అమెరికా

—కొరవ 8వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండరు నోటీసు

No. 3430 M. తే 1—11—74 ది

ఈ క్రింద తెలిపిన 1 వ అయిటం పనికి I మరియు II క్లాసుకు చెందిన రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి, మరియు 2 వ అయిటము పనికి III వ క్లాసు, అంతకు పైబడిన రిజిష్టర్డు కాంట్రాక్టర్లనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లను సూపరింటెండింగు ఇంజనీరు పి. డబ్ల్యు డి (ఐ. బి) అనంతపూరు సర్కిల్, అనంతపూరు వారిచే అనంతపూరునందలి వారి ఆఫీసులో తే 10—11—74 దిన సాయంత్రం 3 గంటలవరకు తీసుకొనబడును.

వనెం. 1	పని వివరం 2	ఎర్నెస్టు డిపాజిట్టు 3	పనిని పూర్తి చేయవలసిన కాలం 4	కంట్రాక్టు స్వభావం 5	ధరఖాస్తులు మాకు చేరవలసిన ఆఖరు తేది. 6	టెండరు షెడ్యూలు ఆఫీసులో ఇచ్చు తేదీ 7	ఒక్కొక్క టెండరు షెడ్యూలు ఖరీదు. (ఏ పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు) 8
1)	కర్నూలుజిల్లా ఆలూరు తాలూకా, హెబ్బట్టం గ్రామంవద్ద పెద్దవంకకు అడ్డంగా రిజర్వాయరు కట్టుట.	రూ 17,000 (పదిహేడువేల రూపాయలు మాత్రం)	15 నెలలు	ఎల్.ఎస్.	తే 23-11-74 ది	తే 28-11-74 నుండి 6-12-74 ది వరకు	1) రూ 30 ల చలానా(ముప్పై రూపాయలు మాత్రం) టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద "P. W. III అదర్ రెమిటెన్స్" అను హెడ్ అకౌంటు క్రింద ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఎం. ఐ. వర్క్సు డివిజన్, నంద్యాలవారి ఖాతాకు చెల్లించి పొందవలెను. 2) 040 జనరల్ సేల్సుటాక్సు క్రింద రూ 1-20 పై (ఒకరూపాయి ఇరవై పైసలు) చెల్లించవలెను.
2)	అనంతపురం జిల్లా, గుత్తి తాలూకా రామాపురంగ్రామం వద్ద ఎర్రరాతిమగుడు వంకకు అడ్డంగా క్రొత్త చెరువు ఏర్పాటు చేయుట.	రూ 5,000 (ఐదువేలరూపాయలు మాత్రం	6 నెలలు	ఎల్.ఎస్.	తే 23-11-74	తే 18-11-74 ది నుండి 6-12-74 వరకు	1) రూ 30 లు (ముప్పైరూపాయలు) లకు చలానా టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద "P. W. అదర్ రెమిటెన్స్" అను హెడ్ అకౌంటు ఎగ్జిక్యూటివు ఇంజనీరు P. W. D. అనంతపూరు డివిజన్, అనంతపూర్ ఖాతాకు చెల్లించవలెను. 2) రూ 1-20 పై. (ఒక రూపాయి ఇరవై పైసలు) చలానా 040 జనరల్ సేల్సుటాక్సుక్రింద చెల్లించి పొందవలెను.

1) ప్రతి టెండరుదారు, తాను పైనసూచబడిన పనులకు సరియగు క్లాసు కంట్రాక్టరు అయినట్లు దాఖలాను టెండరు షెడ్యూలుతో పంపవలెను.
2) షెడ్యూలు పొందగోరువారు స్వయంగాగాని, లేదా వారి అనుమతిపొందిన ఏజంట్లద్వారాగాని పొందవచ్చును. షెడ్యూలులు పోస్టు ద్వారా పంపగోరువారు అదనంగా రూ 4-00 లు (నాలుగురూపాయలు) షెడ్యూలు ఖరీదుతోకూడా చేర్చి పంపవలయును.

(సం) పి. వి. కృష్ణారావు.
సూపరింటెండింగు ఇంజనీరు, పి. డబ్ల్యు. డి.
అనంతపూరు సర్కిల్, అనంతపూరు.

ఇప్పుడిప్పుడే ప్రాచుర్యంలోకి వస్తున్న కవితాప్రక్రియ

★★ మినీపొయమ్

నీకూ నాకూ
వాడికీ
సరిసమానంగా ఉన్నాయి
హక్కులు కావు
ముక్కులూ చెవులూ
కాళ్లు కావు
కాళ్ళూ చేతులూ—
కాని
నీకూ నాకూవుండి
వాడికి లేనిది వాటిలి
నాకూనీకూ లేక
వాడికి ఉన్నది ఆకలి.

—పి. రాజేశ్వరరావు

దాదాపు రెండు మాసాల కిందట భాగ్య నగరం శ్రీకృష్ణదేవరాయాంధ్ర భాషా నిలయంలో ఒక కవి సమ్మేళనం జరిగింది. దానిలో దేశం నాలుగు మూలలకూ తమ కవితాచంద్రికలను వెదజల్లిన కవిచంద్రులతోపాటు, ఇప్పుడిప్పుడే కవితారంగంలో కాలూనుతున్న యువకవులుగూడా పాల్గొన్నారు. ఆంధ్ర రసిక హృదయులకు తమ కవితా మాధుర్యాన్ని ఏకత్రితంజేసి పంచిపెడుతూ, కీర్తిని గాడెంకు దోసుకొన్న ఆ ప్రముఖ కవులకన్న మిన్నగా యువకవులు శ్రోతలను తమ కవితల ద్వారా ఆకట్టుకోవడం ఆకవి సమ్మేళనంలోని విశేషం. ఆ యువకవుల్లో అనేకులు మినీపొయమ్స్ చదవడమే దానికి కారణం.

'మినీ పొయమ్' ఇప్పుడిప్పుడే బాగా ప్రాచుర్యంలోకి వస్తున్న కవితా విభాగం.

దీనిని తెలుగు చిన్నపద్యం అందాం. ఇది యిటీవలే తెలుగులో పుట్టిందని ఎవరైనా అనుకుంటే అది తప్పు. ఈనాటి వచన కవితలోనేకాదు—మాత్రా ఛందస్సు రోజుల్లోనూ యిదివుంది. ఆమాటకొస్తే మార్గ కవితలో యిది లేదని అనగలమా?

సంక్షిప్తత దీని శరీరం. తళుక్కునమెరిసే భావం దీని ప్రాణం. ఇది పాఠకుణ్ణి ఉత్సాహపరుస్తుంది, ఉద్రేకపరుస్తుంది. ప్రబోధం చేస్తుంది. ఆలోచన రేకెత్తిస్తుంది.

శ్రీ నాగభైరవుని కోటేశ్వరరావు

ఒక జీవితసత్యాన్ని పైకెత్తి చూపుతుంది. ఎత్తిచూపబడ్డ విషయాన్ని పాఠకుడు మరచిపోకుండా చేస్తుంది. ఇంతకన్నా ఏం కావాలి కవిత్వానికి ప్రయోజనం?

అమ్మా! ఆకలి!
రెండు రొట్టెలిలా యివ్వండి
వద్దు
యిలా యివ్వండి తుపాకీ
తీర్చుకుంటాను తరతరాల బాకీ—

—సి. భారతి

పై పద్యం నిడివి చాలచిన్నది. (వచన కవితను పద్యం అనడానికి నాకేమీ అభ్యంతరం లేదు. అభ్యంతరం వున్న వాళ్ళు మరోకపేరుతో పిలిచినా, నా ఆక్షేపణ లేదు.) అంత చిన్న నిడివిలోనే ఒక తీవ్రభావాన్ని వ్యక్తంచేస్తుంది.


ఈనాడు దేశానికి ఆకలి ఒక ప్రధానమైనసమస్య. జనాభా పెరుగుదల, ఉత్పత్తి చాలకపోవడం మాత్రమే దానికి కారణాలు కావు. అధికలాభాలకోసం ఆహారధాన్యాలను దాచిపెడుతున్నవారే దానికి ప్రధాన కారణం. ఇదొక కుటిలవ్యవస్థ. దీన్ని ప్రభుత్వమూ నాయకులూ మార్చలేక విఫలులైనారు. తన నిత్యజీవితావసరమైన ఆహారం దొరక్కపోవడం, దొరికినా దాని ధర తాను అందుకోలేనంత ఎత్తుకు పోవడం సామాన్యుడు సహించలేకపోతున్నాడు. ఈ వ్యవస్థను మార్చడం అతని చేతుల్లోగూడాలేదు. అతడు నిస్సహాయుడు. వాడిలో కసి పెరిగింది. ఆకలిని తీర్చుకోవడం కంటే, ఈ సమాజ వ్యవస్థనే మసిచేయాలనే అతని కసి. ఓర్పుకు కొంత అవధి వుంటుంది. ఆ అవధి దాటితే రగిలేది కసి. ఆ కసిని ఉసిగొల్పుతుంది పై పద్యం.

'ఓహో! ఎవ్వరా అందాలరాశి
ఎలాగైనా పట్టాలి దాన్ని పైగ్రేసి
అరే! ఎవడ్రావీడు! రావణాసురుడా?
నరకాసురుడా?
ఎందుకలా చూస్తాడు నాభార్య కేసి?

—అంకిత కేశవులు

పరాయివాడి పెళ్ళాన్ని, ఆమెఅందాన్ని

—కొరవ 10 పేజీలో



కొత్తరకం కాకర

బెంగుళూరులోని భారత ఉద్యాన కృషి పరిశోధనా సంస్థలో ఇటీవల 'అర్కా హరిత్' అనే కొత్తకాకర రకమును రూపొందించి, విడుదల చేశారు. ఇతర కాకర రకములకంటె ఇది ఎక్కువ పంట నివ్వుటయేకాక, కాయలుకూడా నాణ్యమైనవి. తక్కిన కాకర రకములకంటె చేదు తక్కువగా వుండుటయేకాక, కూరకు ప్రశస్తముగా వుంటాయి.

విత్తనములను నాటుకాలము


అర్కాహరిత్ కాకరకాయలను వేసవిలోను, వర్షాకాలములోనుకూడా పండించవచ్చును. వేసవిపంటకు జనవరినుండి మార్చివరకు విత్తనములను నాటవచ్చును. జనవరినెలలో చలి బాగా వెనుకపట్టిన తరువాత విత్తనములను నాటాలి. వర్షాకాలపు పంటకు జూన్‌నుండిజూలైవరకూ విత్తనములను నాటవచ్చును.

విత్తనములను నాటేపద్ధతి

ఇసుకనేలలు, ఇసుకతోకూడిన తిగురు నేలలు దీనికి అనువైనవి. ఈ కాకర విత్తనములను కుదుళ్ళలోకాని, గట్టుగావేసిన నేలపైకాని నాటవచ్చును. వర్షాకాలములో గట్లపై నాటునప్పుడు వరుసకు, వరుసకు మధ్య 2½ మీ. దూరము; కుదురు కు, కుదురుకు మధ్య 50 నుండి 75 సెం. మీ. దూరము వుంచాలి. ప్రతి కుదురులోను 3 లేక 4 కాకరవిత్తనములను నాటి, తరువాత వాటిలో ఏపుగా పెరిగిన రెండు మొక్కలను మాత్రమే వుండనివ్వాలి. ఒక హెక్టారు నేలలో ఈ విధముగా కాకరపాదులను పెట్టుటకు 5 నుండి 6 కి. గ్రా. విత్తనములు కావాలి. విత్తనములను నాటుటకు ముందు వాటిని అగ్రోసాన్ జి ఎన్ తో శుద్ధిచేయాలి. బరువు ప్రకారము 400 గ్రాముల కాకర విత్తనములకు ఒకగ్రాము అగ్రోసాన్ జి. ఎన్. సరిపోతుంది.

ఎరువులు

నేలను తయారుచేయుటకు ముందు, హెక్టారుకు 25 నుండి 30 టన్నుల చివికిన పశువుల ఎరువును నేలలో బాగా కలియదున్నాలి. తరువాత హెక్టారుకు 60 నుండి 80 కి. గ్రా. నత్రజని, 70నుండి90 కి. గ్రా. భాస్వరము, 60 నుండి 70 కి. గ్రా. పొటాషునిచ్చే ఎరువులను వాడాలి. పీటిలో భాస్వరము, పొటాషు ఎరువులను విత్తనములనువత్తే సమయములో పూర్తిగా ఉపయోగించాలి, కాకరమొక్కలు ఎదిగి, తీగలుగా సాగేసమయములో నత్రజని ఎరువులో సగభాగమును, తక్కిన సగమును పిందెలు పట్టే సమయములోను ఉపయోగించాలి.



చాలి. కాయలు తయారైన తరువాత వాటిని కోయకుండా మూడు, నాలుగు రోజుల పాటు వుండినా అవి పండిపోనారంభిస్తాయి. అంతేకాక, లోపలి గింజలు బాగా గట్టిపడి కూరగా ఉపయోగించుటకు పనికి రావు.

బెంగుళూరులోని భారత ఉద్యానవకృషి పరిశోధనాసంస్థలో జరిపిన పరిశోధనల ననుసరించి ఈ కొత్తరకం కాకరవిత్తనములనుచల్లిన 75 నుండి 80 రోజులకు పిందెలు పెట్ట నారంభిస్తుంది. అటు తరువాత 12 నుండి 13 రోజులకు కాయలు కోతకు తయారౌతాయి. ఈ విధముగా తయారైన కాయలను వెంటనే కోసివేయాలి. ఆ విధ

— కొరవ 10 వ పేజీలో

మామిడిపై తేనెమంచు పురుగు—నివారణ

శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం

(జిల్లా సస్యరక్షణాధికారి)

నెల్లూరు జిల్లాలో నిమ్మతోటల తర్వాత మామిడితోటలు ముఖ్యమైనవి. ప్రతిసంవత్సరము తేనెమంచు పురుగు మామిడిపూత పూయు సమయమునందువచ్చి విపరీతమైన నష్టము కలుగజేయును.

ఇది 'ఇడియో' సెరసునివి యస్సారసను మరియు 'ఇడియోసెరసు అట్కిన్సోని' అను పురుగులచే వచ్చుచున్నది. ఇవి సూక్ష్మమైన గ్రుడ్లను ఒకటొకటిగా లేత కొమ్మలలో నిక్కి, పూలతొడిమలలోనికి చొప్పించి పెట్టును. అవి నాలుగు లేక ఐదు రోజులలో పగిలి 'నింఫు' వచ్చును. ఇవి పూత తొడిమలనుండి, లేతకొమ్మలనుండి, పిందెల తొడిమలనుండి మెత్తటి పదార్థమును పీల్చుకొనును. అందుచే లేత కొమ్మలు, పూత, పిందెలు వాడి రాలిపోవును. ఇవి గుడ్లుపెట్టి 'నింఫు' వచ్చు సమయము మామిడిచెట్టు పూతపూయు సమయము ఒకేసారి అగును. ఇవి దోమలవలె విపరీతముగ మామిడిచెట్టుపై పూత సమయములో ఒకచోటనుండి ఇంకొకచోటకు పోవుచు ఒక విధమైన శబ్దము చేయుచుండును. అపుడు చెట్టును కదల్చిన అవి ఆకుల క్రిందిభాగమునకాని, పూత క్రింది భాగమునకాని, పిందెల క్రింది భాగమునకాని దాగుకొని కదలక అతుకుకొనివుండును. ఒక్కొక్క సంవత్సరము ఈ పురుగుచే పూత అంతయు రాలిపోయి, చెట్టుకు ఒక కాయకూడ లేకుండ పోవును.

ఈ పురుగు ఇట్లు నష్టము చేయుటయే కాక ఇతర పురుగులు, తెగుళ్ళు వచ్చునట్లు చేసి ఇంకా ఎక్కువ నష్టము కలిగించును. ఈ పురుగు పీల్చుకొంచి చేరి లేతకొమ్మల మీద, పూతమీద, పిందెమీద మెత్తటి పదార్థమును పీల్చుకొనునపుడు ఒక విధమైన తియ్యటిపదార్థము(Honey dew)ను వదలును. దానికి బూడిదతెగులు (sooty mould) సులభముగవచ్చును. ఆతర్వాత కొమ్మలమీద, పూతమీద బూజుపట్టి నాశి పురుగు, దీపపుపురుగు లాంటి పురుగులుకూడ వచ్చును. ఆకుపై ఎర్రనల్లి మచ్చ కూడ వచ్చును. ఇవన్నియు కలసి మిగిలిన పూతమీద, కొమ్మలమీద, మచ్చలు ఏర్ప

—కొరవ 8 వ పేజీలో

రెండంకణాల గదిలో ఐదుక్లాసులు!

కావలి మునిసిపల్ పాఠశాలల గతి : దౌర్భాగ్య దుస్థితి

మున్సిపల్ ఎన్నికలు జరుగుతాయనగానే వార్డుకి 10 మందిదాకా పోటీచెయ్యడానికి సిద్ధమయ్యారు. నానాహంగామా చేశారు. మూల మూలలన్న పార్టీలన్నీ వెలువడికి వచ్చాయి శాంతి, సామరస్య సంభాషణ వెలిశాయి ఎన్నికలు వాయిదా పడ్డాయనగానే ఆ వ్యక్తులు, సంఘాలు నిటారుగడగలమాడిరి మాయమయ్యారు. కాని ప్రజల కష్టనష్టాలనుగురించి పట్టించుకునే వాళ్ళు లేరు. ప్రజాసేవ, పట్టణాభివృద్ధి మీద శ్రద్ధాశక్తులులేని పెద్దలు ఎన్నికల సమయంలో పుట్టగొడుగుల్లా మాదిరి పుట్టుక రావడం, ఆ తర్వాత వేదాంతులవలె నిర్లిప్తులుగా వుండడం సామాన్య పౌరుడికి ఆశ్చర్యం కలిగిస్తుంది.

మా విలేఖరి

వీధులంతా చీకటి- దొంగతనాలు, దౌర్జన్యాలు

దాదాపు 2 మాసాలనుండి ఏ వార్డులో బల్బినా వీధి దీపాలు వెలగడంలేదనుమాట నిత్యం వినబడుతుంటుంది-మునకు ట్రంకు రోడ్డులోకూడా కొన్ని ప్రాంతాల్లో రాత్రి పూట గాఢాంధకారం ఆలముకొని వుంటుంది. కొన్నిగొందుల్లో రాత్రిపూట ప్రయాణం చెయ్యడమే కష్టమౌతున్నది. దానికితోడు పక్షంరోజులనుండి దొంగల బెడద యెక్కువైంది. వీధి గేట్లు ఎత్తుకపోతున్నారు; స్త్రీల మెళ్ళోని తాళిబొట్లు తెంపుకపోతున్నారు, నిద్రమేల్కొని కేకలు పెడితే గొంతునులమడం, కర్రలతో కొట్టడం, చంపుతామని కత్తులుచూపడం జరుగుతున్నది. గృహస్థులకు సొమ్ము పోవడమేకాక తల దిమ్ముపడుతున్నది. మొన్న రాత్రి లెక్చరరు ఎం. మాధవరావు

—కొరవ 7వ పేజీలో



అందరికీ మంత్రులు కావడానికో, మంత్రులైనదానికో దేవుడిమీద గురిపెట్టేవుంటుంది. కాని అనం వెంకటరెడ్డిగారుమాత్రం ఎప్పుడూ భక్తుడే. నిత్యపూజా నియమనిష్ఠలవ్యక్తి అంటారు. వెంకటరెడ్డిగారు మొన్న జన్నవాడ కామాక్షితాయిని సేవించారట. దేవస్థానం కమిటీ అధ్యక్షుడు డాక్టరు జె ఈశ్వరయ్య, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు జయరామరెడ్డి, దేవాలయ జీర్ణోద్ధరణ యాగం చేస్తున్న ఎం. హరిశ్చంద్రారెడ్డి, అర్చకులు వగైరాలు చిత్రంలోవున్నారు.

కోవూరుగ్రామ పంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, కోవూరు గ్రామ పంచాయతియందు ఈ దిగువ నమూదు పరచిన పనులు చేయదలచినవారు తే 4-12-74 ది బుధవారము సాయంత్రము 4 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తీసుకొన బడి అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరయిన టెండరుదారుల సమక్షమున తెరువబడును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయువేళలయందు తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు	ధరావత్తు
1.	వేణిరెడ్డివారివీధిలో గ్రావల్‌రోడ్డు వేయుట.	900-00	45-00
2.	పాటూరు బంక్షా శ్మశానంవద్దనున్న కాలి రిపేరు.	950-00	50-00
3.	దాసరి రోశయ్య యింటివద్దనుండి సూగు ఆదిశేషయ్య యింటివరకు కాలువ కట్టుక.	1100-00	55-00
4.	గుంటూరు కృష్ణవేణమ్మ ఇంటివద్దనుండి G N. T రోడ్డువరకు కాలువ కట్టుట.	3800-00	190-00
5.	బంగంవీధిలోని కర్కసు స్కూలనింగ్ గోడ కట్టుట.	4400-00	220-00
6.	బంగంవీధి ప్రక్కసందులో గ్రావల్ రోడ్డువేయుట.	900-00	45-00
7.	మహమ్మదీయ వీధిలో మెటల్‌రోడ్డు వేయుట.	1900-00	95-00
8.	మందిగుంటివాటివద్దనుండి కాకా సాహెబ్ యింటివరకు రోడ్డు వేయుట.	900-00	45-00
9.	పాశ్చేటు అరుగవీధినుండి బిట్టుమీది వడ్డిపాళెంవరకు రోడ్డు రిపేరుచేయుట.	3800-00	190-00
10.	కొత్తూరు రామమందిరం రోడ్డునుండి పోలంరెడ్డి సుబ్బరామిరెడ్డి ఇంటివరకు రోడ్డుపేయుట.	4500-00	225-00
11.	వీరిశేణిచావిడినుండి దొమ్మరిపాళెం వరకు మెటల్‌రోడ్డు వేయుట.	2700-00	135-00
12.	కొత్తూరులో దర్జా చిన్నమ్మ ఇంటివద్దనుండి దండి వీరరాఘవయ్య యింటివరకు (చానపూల ఆసుపత్రి ఎదురుగా) రోడ్డువేయుట.	3800-00	190-00
13.	కొత్తూరు రామ మందిరం రోడ్డునుండి బుర్రా కోటారెడ్డి ఇంటివరకు (ఎడ్రైడ్ బండి పిదుగా) మెటల్‌రోడ్డు వేయుట.	2300-00	115-00
14	ఇనుపట్రాక్కు రిపేరుచేయుట.		15-00

వి. రమణయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
కోవూరు గ్రామ పంచాయతి.

జిల్లా వార్తలు

లేగుంటపాడులో మంత్రి వెంకన్న

మంత్రి శ్రీ అనం వెంకటరెడ్డికి లేగుంటపాడు 14 తేది బ్రహ్మరథం పట్టింది. అక్షరాలాబ్రహ్మరథమే! ఊరంతా త్రిపర్ణ పతాకాలతో, రంగురంగుల తోరణాలతో, వింతరంగుల విద్యుద్దీపాలతో ధగధగ వెలిగిపోయింది. గులాబిమాలలతో మంత్రిని ముంచెత్తారు. కవి శివారెడ్డి ముకళ భద్రదండ సమర్పించుకున్నాడు మంత్రిగారిని పూలరథంలో ఊరేగించారు; సన్మానసభకు అత్మకూరు సమితిరాజు శ్రీ సి. వి. కృష్ణారెడ్డి అధ్యక్షించాడు శ్రీ దే. లక్ష్మయ్య స్వాగతవచనం పదివాడు.

అధ్యక్షుడు శ్రీ కృష్ణారెడ్డి,పువన్యాసకుడు శ్రీ శేరే రాయప్ప వెంకటరెడ్డిగారిని ప్రశంసించడంకాదు; అనంవారి ప్రాభవాన్ని స్తోత్రం చేశారు. రాయప్పగారిమాటలు రెండు: వెంకటరెడ్డి ప్రజాసామాన్యుడు, అత్మబంధువు నెల్లూరునగర ప్రముఖులకి అనంవారు ముఖ్యులు. వెంకటరెడ్డిగారి మంత్రిత్వం జిల్లాకు గర్వకారణం. నెల్లూరులో మెడలెరగని ప్రజాప్రతినిధులెందరో వున్నారు. వీరాంజనేయుల చేతిలో ఏ అధికార ముండినా సామాన్యప్రజల జీవితాలకు మనుగడవుండదు- ఈ ధోరణిలోసాగింది శ్రీ రాయప్ప ప్రసంగం. రాయప్ప పూర్వం నెల్లూరులో అనంవారి వ్యతిపక్ష నాయకుడు; ఇప్పుడు, మాటలనుబట్టి, స్వపక్షీయుల్లో మొదటివాడనిపిస్తాడు!

మీలో వొకడ్ణిగా, మీవాడ్ణిగా వుంటున్న మి వెంకన్నను ఈనాడు మీరింతగా గౌర

—కొరవ 11 పేజీలో

డీలర్లు కావలెను

★★★

దేవీదయాగ్రో కెమికల్స్ బొంబాయివారి PESTICIDES (పురుగుమందులు) విక్రయించుటకు నెల్లూరు జిల్లాయందలి వివిధ ప్రాంతములలో డీలర్లు కావలయును.

వివరములకు

అరుణోదయ కమర్షియల్ కార్పొరేషన్

W 5/320 స్టోకహౌస్‌పేట

నెల్లూరు 524002.

శ్రీ మల్లికార్జునస్వామి కామాక్షితాయి దేవస్థానం

జన్నవాడ - నెల్లూరుజిల్లా

★

కృత్తికాదీపోత్సవము

తే 28-11-74 ది గురువారము

సాయంత్రం 6 గంటలకు జరుగును. కావున భక్తులు విచ్చేసి దైవకృపకు పాత్రులయి శ్రీవారి కటాక్షము పొందగోరిక.

ఇట్లు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

నెల్లూరు వలుచట్లు

వివస్త్రకుడు

వైస్‌ఛాన్సిలర్

వ్యవసాయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సిలర్ డాక్టర్ సి. కృష్ణారావు 19 తేది నెల్లూరువచ్చి, రైస్ రిసెర్చ్ స్టేషన్ సందర్శించారు.

అసిస్టెంటు రిసర్చ్ ఆఫీసరు శ్రీ డి.వి.ఎస్. రామచంద్రరావు స్టేషన్‌లో తయారైన వరివంగడాలను, ప్రస్తుతం పరిశోధనలో వున్న రకాలనువివరించారు; క్షేత్రమంతా చూపించారు. శ్రీ వెంకటరావు 'బ్లాస్ట్' తెగులు వ్యాప్తి, నివారణోపాయాలపై, స్టేషన్‌లో జరిగిన పరిశోధనలనూర్చి చెప్పారు. తర్వాత వైస్ ఛాన్సిలర్ స్టేషన్‌లో ఆఫీసర్ల కార్యాలయంగా వుపయోగింపబడుతున్న గుడిసెలో జిల్లా కలెక్టర్ ముందు హాజరైన రిపోర్టర్లకు ఆయన ప్రసంగం చేశారు.

కృష్ణారావుగారి ప్రసంగాంశాలు మరువారం.

లారీలో కారుదూరింది!

21 తేది రాత్రి 2-30 గంటలప్పుడు కస్తూర్‌దేవి విద్యాలయ సమీపంలో బ్యాంకరోడ్డుమీద దక్షిణంగా పోతున్న ఒక లారీలో ఆదే వైపు పోతుండిన ఒక ప్రీమియర్ పెర్సిడెంటు ఫియట్ కారు అమాంతం దూసుకువున్నది. కారులోని అబ్బాయి అమ్మాయి గాయాలతో పెద్దాస్పత్రిలో చేర్చబడినారు; కారు తలమాత్రం పచ్చడైపోయింది!

లారీని 30 ఏళ్ళ రెడ్డియువకుడు; మద్యాసేయడు; పేరు లింగారెడ్డి దశరథ రామిరెడ్డి మూలపేటలో ఒకస్త్రీతో సంబంధమై, అప్పుడప్పుడు నెల్లూరుకు వచ్చిపోయే అలవాటట. నిన్న వచ్చినప్పుడు మామూలు ప్రియురాల్ని కాకుండా, అప్పిగుంట కృష్ణమ్మ అనే ఇంకో యువతిని వెంటేసుకొని 'నవరాత్రి' రెండో అట చూడాడట; విజయ కాలేజి దగ్గర పావులో దుక్కిసుకున్నారట; ఒకచెయ్యి అమ్మాయి భుజంమీదవేసి, ఇంకోచెత్తో స్టీరింగ్ పట్టుకొని, దయి అని పోతూ మైమరపులో లారీతోసరిపాలాడాడట! ప్రమాదం తర్వాత అమ్మాయి వుడాయించవోయిందిట; ట్రక్ వాళ్ళు కాలం పట్టుకున్నారట. పోలీసు దర్యాప్తు చేస్తున్నది. అదీసంగతి!

కారు టి.ఎం.జి. 6566; లారీ ఎ.పి. 3. 5546.

యావజ్జీవ శిక్షలు

దూపూరు తాలూకా చిత్తలూరుకు చెందిన షేక్ బాషా సాహెబ్ తనచెల్లెలు మస్తాన్బీని హత్యచేశాడన్న నేరాన్ని తిల్లా జడ్జి శ్రీ బి ఎల్. ఎన్. రెడ్డి విచారించి, ముద్దాయికి యావజ్జీవితవైమ శిక్ష విధిస్తూ 11 తేది తీర్పు ఇచ్చారు.

మస్తాన్‌బీ నెర్మూగుకు చెందిన ఒక ఎరుకలంతనితో లేచిపోయి వచ్చింది. ముద్దాయికి ఆవిషయంతెలిసి, జూన్ 26 తేది ఆమె వద్దకు వెళ్ళాడట ఆమె హిందూ ఆచారం ప్రకారం పెళ్ళి, తాళిబొట్టు, మెట్టెలు కలిగివుండడం చూచి కోపోద్రిక్తుడై ఆమెను చిత్తలూరు అడవుల్లోకి లాక్కుని పోయి పేనారత్తితో పొడిచి చంపినాడని ప్రాసిక్యూషన్ కథనం.

* * *

తర్వాత్రాగి హింసిస్తుంటే, కొడుకు పగ్గరకుపోయి వుండిందట తినతోవచ్చి కాపురం చేయలేవని భార్యను కత్తితో పొడిచి చంపాడు, ఆత్మకూరుతాలూకా పొంగూరు వాసి దేగా పెద్దసుబ్బయ్య.

ఈ కేసును జిల్లాజడ్జి శ్రీ బి. ఎల్. ఎన్. రెడ్డి విచారించి ముద్దాయికి జీవితవైమవిధిస్తూ 21 తేదితీర్పు చెప్పారు.

పై రెండు కేసులలో ప్రాసిక్యూషన్‌కు పి. పి. శ్రీ సి రామకృష్ణ; ముద్దాయిల పక్షంగా మొదటి కేసులో ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ వి. అంజిరెడ్డి; రెండవ దానిలోకూడా ప్రభుత్వ నియమిత న్యాయవాది శ్రీ కె. శంకరరెడ్డి వాదించారు

ఐదేళ్ళ శిక్ష

మార్చి 27 తేది జిల్లాకోర్టు ఎదురుగా భువనేశ్వరి ఫ్యాన్సీ స్టోర్సు యజమాని నంబూరు శ్రీనివాసులనాయుడుని, అతని తమ్ముడు బుజ్జయ్య పొడిచి చంపాడనే నేరారోపణను జిల్లాజడ్జిచిచారించి, ముద్దాయికి 5 ఏళ్ళశిక్షవిధిస్తూ 19తేది తీర్పుచెప్పారు. ప్రాసిక్యూషన్‌కు శ్రీ రామకృష్ణ; ముద్దాయికిశ్రీ ఎన్.రంగనాధం వాదించారు.

రెవిన్యూ మంత్రి

రెవిన్యూమంత్రి శ్రీ పి నరసారెడ్డి 29 తేది సూళూరుపేటలో దిగుతున్నారు; ఆరోజంతా ఆ తాలూకా కార్యక్రమాలు; రాత్రి గూడూరు మకాం. 30తేది నూట్లూరుపేట; మ. 2 గంటలకు అక్కడనుండే హైదరాబాదు ప్రయాణం. ——

(7వ పేజీ కొరవ)

అదిగాక కృష్ణాపట్నానికి ఫర్లాంగు దూరంలో ఒక లైట్‌హవుస్ కట్టున్నారు అది 80 అడుగులఎత్తు వుంటుందట; 18 మైళ్ళదాకా కనిపిస్తుంటుట అన్ని కొమ్మలకు ఆర్నెల్లుగా పనిజరుగుతూంది. మరొక రెండేళ్లలో పూర్తికావచ్చు. ఇప్పుడొక లైట్ హవుస్‌వుంది దానిదే. ఈ 10మైళ్లుమాత్రమే.

ప్రభుత్వం బొత్తిగా ఏమీచెయ్యడం లేదనిఅనలేము ఏదోకొంత పనిచేస్తూంది. రేవుకు రోడ్డువేయించింది; సిగ్నల్‌స్టేషన్, బెల్టులు వగైరాలు నిర్మించింది. కాని ముఖ్యంగా జరగాల్సినవనంతా ముందే వుంది. ఇప్పటికి అరగింబలో అర్ధభాగం కాలేదు.

ఇప్పుడు ఐదో పంచవర్ష ప్రణాళికలో కృష్ణాపట్నం రేవును ఇరికించి, 50 లక్షలు కేటాయించారట ఈ సంవత్సరానికి ఐదు లక్షలు కేటాయిస్తే, గజ 40 వేలుమాత్రం మంజూరు చేశారు. ఆ దామాషాలో పని జరిగితే ఐదోప్రణాళికలో కాదుగదా, అనంత తరంలో పని పూర్తవుతుందా; మనం కృష్ణాపట్నం రేవును కంటబూడబోతామా అనిపిస్తూంది. లక్ష 40 వేలలో లక్ష రూపాయలు సర్వేకు సరిపోయాయి; 10 వేలు సిబ్బందికట; 30 వేలు రోడ్డకట వగైరా జరగుతున్న తీరుచూస్తుంటే ప్రణాళికలో చేర్చారన్న సంతోషం గాలిలో కలసిపోతుంది.

కృష్ణాపట్నం రేవుగానేకాదు; మంచి ఫిషింగ్ హార్బరుగాకూడా అభివృద్ధి కావడానికవకాశముంది. 1973 ఏప్రిల్ 27తేది కేంద్రప్రభుత్వం రేవుల అభివృద్ధి సంఘాధిపతి బ్రిగేడియర్ ఒ పి వరుల్ నాయకత్వంలో ఒకబృందంవచ్చి కృష్ణాపట్నాన్ని పరిశీలించి, ఉన్నీ తప్పిపోయింది అనాది గవర్నర్ సంఘాధిపతి సెసీన్‌ను వరుల్ కలుసుకొని కృష్ణాపట్నం రేవుగానూ, ఫిషింగ్ హార్బరుగానూ ఎంత ప్రయోజనకరంగా రూపొందగలదో వివరించారట. అ సెసీన్ శ్రద్ధవల్లనే కృష్ణాపట్నానికి ఇన్ని మాత్రం వస్తైనా జరుగుతూందనుకోవాలి.



రాష్ట్రంలోనే ఫస్ట్

ఎం. ఎస్. ప్రభాకర్!

1974 జూన్‌లో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షల్లో దిగువ వేది ఎం. సుబ్రహ్మణ్య ప్రభాకర్ రాష్ట్రంలోనే మొదటివాడుగా వుత్తీర్ణుడయ్యాడు. ఇతనికి 750కిగా 607 మార్కులొచ్చాయి. మన మూడు యూనివర్సిటీల్లో ఇన్నిమార్కులొచ్చిన విద్యార్థి మరొకరులేరు.

ప్రభాకర్, ఓవైర్డ్ ఆడిషనర్ జిల్లాజడ్జి శ్రీ యం. వి ఆర్. శాస్త్రి కుమారుడు; వి. ఆర్. కాలేజి విద్యార్థి తమ కాలేజికి గర్వకారకుడైన ఈవిద్యార్థి సంగతి పత్రికలవారికికూడా చెప్పలేదు, వి ఆర్. కాలేజివాళ్లు!

ప్రతిభావంతుడైన ప్రభాకర్‌కు మా శుభాకాంక్షలు.

ఇల్లు బాడుగకు

దర్గామిట్టలో, ప్రభుత్వ ఆనుపత్రికి దక్షిణముగా, గవర్నమెంట్ రెంట్ కాలనీని ఆనుకొని, రాజరాజేశ్వరి దేవళమువకు పడమరగానున్న విద్దెయిల్లు బాడుగకు యివ్వబడును కారు నిలుపు కొనుటకు పోర్టికో, సెప్టిక్ టాంక్ లెట్రిన్, నీటికుళాయిలు, తగినంత కాలీస్థలము వగైరా గోడతో యున్నది. వలయువారు యీ క్రింద అడ్రసువారితో సంప్రదించవచ్చును

పి. కృష్ణారావు
20/16, రాజాగారిపేట
మూలపేట – నెల్లూరు.

WANTED

Cashiers, Sales girls, Salesmen.
Smartness & Experience preferred.
Apply with all particulars
Before November 29th 1974.

Pinakini Super Market
Trunk Road – NELLORE.

WANTED

Wanted a B. Sc. passed candidate with Chemistry as main subject and below 30 years of age. Apply to,

Box No. 212.
ZAMIN RYOT - NELLORE.

మామిడిపూడి గ్రామపంచాయతి కార్యాలయము

టెండరు నోటీసు

*

ఇందుమూలముగా తెలియచేయడమేమనగా, ఈ క్రింద కనుపరచిన పనులు చేయుటకు టెండర్లు కోరడమైనది. సదరు టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి తే 2—12—74 ది మధ్యాహ్నం 2 గంటలలోగా మామిడిపూడి గ్రామపంచాయతి కార్యాలయంలో ఇవ్వుకోవలసినది. సదరు టెండర్లు హాజరయిన టెండరుదార్ల సమక్షమున అదేరోజు 2-30 గంటలకు తెరువబడును. మిగిలిన వివరములు సదరు ఆఫీసులో పనిచేయు వేళలందు తెల్సుకొనవచ్చును.

పనిపేరు	ఎస్టిమేటు మొత్తం	చెల్లించవలసిన ధరావత్తు	పనిని పూర్తిచేయవల సిన కాలపరిమితి
మామిడిపూడి క్రాంతిరోడ్డు 1.4 & 1.6 K.M. వరకు (కొరవపనిని)-	4,400/-	రు 220/-	3 నెలలు

పెమ్మారెడ్డి శ్రీనివాసులురెడ్డి,
సర్పంచ్ – మామిడిపూడి.

నెల్లూరు శ్రీ వెంకటేశ్వరలో

రమ్యమైన 2 వ వారం

(రోజూ మూడు ఆటలు)

అంధ్రుల ఆరాధ్యదైవం గోమాత అత్యద్భుతచర్యలకు అందమైన ప్రతిరూపం. బంగారు నంది గ్రహీతల మరో చిత్రం

ఊర్వశి శారద ★ కృష్ణంరాజు నటించిన

మమత కంబైన్స్ వారి

పల్లె పడుచు

స్క్రిప్ట్ ప్లే, దిగ్దర్శకత్వం, కూర్పు: కె. సత్యం — నిర్మాత: వాసిరాజు ప్రకాశం.

పాత నెల్లూరుజిల్లాకు ప్రదర్శన హక్కుదారులు:

శ్రీ విశ్వేశ్వరా పిక్చర్స్-నెల్లూరు.

(వివరములకు శ్రీ వెంకటేశ్వరటాకీస్-నెల్లూరు)

కృష్ణాపట్నం

(మొదటిపేజీ కొరవ)

పుకలు తిరగేస్తే మన కృష్ణాపట్నం గొప్పదనం, వ్యాపారకత్వం మనకు ర్థమవుతాయి.

ఇంగ్లాండు దేశానికి సంబంధించిన రస్సెల్ అనే ఒక ప్రముఖ ఇంజనీరు 1897 నవంబరులో కండ్లేరు సెక్షన్ మీద, కృష్ణాపట్నం రేవునుగురించి బ్రహ్మాండమైన రిపోర్టు ఒకటి తయారుచేసి, ప్రభుత్వానికి సమర్పించాడు. రేవుగా అభివృద్ధి చెయ్యడానికి తూర్పు తీరంలో కృష్ణాపట్నాన్ని మించింది లేదని అయనంటాడు. "All the other conditions that make other rivers and river bars on the Coromandel coast shallow and unfit for navigation are not present in the case of the Khandleru river and the situation of its mouth and the consequent protection of the bar from the heavy surf action is, in addition to the other two points above-mentioned, probably the explanation why the river is a solitary exception to the general rule that all rivers on the Coromandel coast are encumbered with sands; are quite shallow and have no depth over their bars...The matter is of some interest and may some day be of importance, as the river offers greater natural facilities for the construction of the harbour than any other river along the east coast known to the writer of this history" అంటాడా రస్సెల్. వందేళ్ళ క్రితం ఆ మహానుభావుడు కృష్ణాపట్నం ప్రాశస్త్యాన్ని గుర్తించినా, ఇప్పటికీ మన ప్రభువులకు దానిమీద గురి కుదర్లేదంటే ఏమనుకోవాలి? ఏమనాలి?

చరిత్రపథంలో ఇంకా వెనక్కి వెళ్ళి చూస్తే, శ్రీకృష్ణ దేవరాయలు కాలంలో మన కృష్ణాపట్నం గొప్ప వాణిజ్యక కేంద్రంగా, రేవుపట్నంగా వర్ధిల్లిందని శాసనాలు చాటుతున్నాయి. మందిరాలు, ఇటుకరాతిగోడలు, పాతకాలపు కట్టడాలు అక్కడెన్నో లభ్యమయ్యాయి.

సరే, అదంతా గతం; వదిలెయ్యండి. వర్తమానానికి వస్తే, భవిష్యత్తును ఊహిస్తే ఎంత నిస్తేజంగా, నిస్ప్రాణంగావుందో గమనించండి.

మొట్టమొదటిసారిగా 1956 లో స్వర్గీయ ఏ. సి. సుబ్బారెడ్డిగారి కృషిఫలితంగా ప్రభుత్వం కృష్ణాపట్నంరేవు అభివృద్ధిని గురించి ఆలోచించడానికి పూనుకుంది. వెంటనే ప్రభుత్వకార్యాలయాలు వగైరాలు దడదడలుగా ఏర్పడ్డాయి మరొక మూడేళ్ళకు ఐ. ఎన్. ఎస్. సట్లెజ్ అనేనౌక వచ్చి, కొంత సర్వేచేసి పోయింది. ఆస్ట్రేలియాకు చెందిన ఒక నిపుణుల బృందం కూడా వచ్చి రేవులరేవుగా కృష్ణాపట్నాన్ని పరిశీలించి, 'ఇది నిజంగా ఓడరేవుల స్వర్గమే' అన్నారు. 1960 లో ఫిషరీస్‌శాఖవారు కృష్ణాపట్నంమీదపడ్డారు; విపరీతంగా చేపలుపట్టారు. అక్కడే కాడ్‌లివరాయిల్ కూడా తీశారట. మూడేళ్ళ తర్వాత ఎందువల్లనో మానుకున్నారు.

1961-62 లో లాంచీ, లాంచైని, ఇన్నర్డ్కి అనే నౌకలొచ్చి, తీరానికి పొడ్చు తక్కువ మైలు దూరంలో వుండి, ఇనుపరాయిని లోడ్ చేసుకుపోయాయి ఐతే కొన్ని సాంకేతికమైన ఇబ్బందులవల్ల నౌకల రాకపోకలను పూర్తిగా రద్దు చేయాల్సివచ్చిందట.

అసలింతకూ అక్కడ జరగాల్సిన పనేమిటయ్యా అంటే— మన సాదాకళ్ళకు ఏమంత పెద్దపనిగా కన్పించదు. కండ్లేరు నది బంగాళాఖాతంలో కలిసేచోట ఒక ఇసుక తిన్నెవుంది. సాంకేతికులు దాన్ని 'స్యాండ్‌బార్' (sand bar) అంటారు. దాన్ని తీసివేయడం చేయవలసిన ప్రభుత్వం చెయ్యాల్సినపని. అది లేకుండాపోతే కండ్లేరునుండి చిన్న పడవలు నిరాటంకంగా సముద్రంలోకివెళ్ళి, అక్కడ నిల్చిన ఓడలకు సరుకు అందివ్వగలవు. ఆ అవరోధం లేకపోతే, మన కృష్ణాపట్నాన్ని కొట్టే చిన్నరేవు రాష్ట్రం మొత్తమ్మీద మరొకటిలేదు. సంవత్సరానికి దాదాపు 3 లక్షలా 20 వేల టన్నుల సరుకు రవాణా చెయ్యగల రేవు మనది. లక్ష టన్నుల ధాన్యం, 50 వేల టన్నుల ఉప్పు రవాణా అవుతాయట. విదేశాలకు పొగాకు, పిండి వగైరాలు 65 వేల టన్నులు ఎగుమతి కావచ్చు.

ఆ ఇసుకతిన్నెను కరిగించాలంటే ఒక్కటే మార్గం—అటుఇటు రెండు ఎత్తయిన బలమైన గోడలుకట్టి, నీటి ప్రవాహ పరిధిని పరిమితం చెయ్యాలి. అప్పుడు ప్రవాహవేగం ఎక్కువవుతుంది; ఇసుక తిన్నె కరిగిపోతుంది. ఇసుకతిన్నె వల్ల యిప్పుడా ప్రదేశంలో నీటిలోతు రెండు మూరెడులకు మించిలేదు. పడవల రాకపోకలకు కనీసం ఎనిమిదడుగుల లోతైనా వుండాలి.

కండ్లేరు నీటికి రామదేవుపట్టణం 68 మైళ్ళ పొడవున ప్రవహిస్తున్న ఈ నది కృష్ణాపట్నం ముఖద్వారంను చి 21 మైళ్ల ఆటుపోటు కల్గివుంది. ముఖద్వారం దాదాపు స్థిరంగా వుంటుది ఎన్నో ఏళ్ళుగా అది ఎట్లాటి మార్పులూ లేకుండా వుండడం గొప్పవిశేషమని పోర్టాఫీసర్లంటారు. అంతటి అనుకూలమైన, సహజ సౌకర్యాలు కల్గిన రేవును ప్రభుత్వం చిన్నచూపు చూస్తుందంటే, అశ్రద్ధ చేస్తుందంటే అది మన దౌర్భాగ్యం అనుకోవల్సిందే!

ఇసుకతిన్నె రూపుమాపడానికి 1968లో పూనా-సెంట్రల్ వాటర్, పవర్ రిసెర్చి స్టేషన్‌వారి సలహానడిగింది ప్రభుత్వం. వాళ్ళ పరిశీలనకు అవసరమైన సరంజామా అంతా పంపించారు. ఆ స్టేషన్ డైరెక్టరు మొన్న మార్చి మొదటివారంలో కృష్ణాపట్నంవచ్చి, పునఃపరిశీలన చేశాక, రిసెర్చి స్టేషన్లో అచ్చం మన కృష్ణాపట్నం రేవు మాదిర్నే ఒక మాడల్ తయారుచేసి, పరిశోధనలు జరపాలట. అందుకు కావల్సిన 'డేటా' సేకరిస్తున్నారిప్పుడు. కేంద్ర ప్రభుత్వ షిప్పింగ్, ట్రాన్స్‌పోర్టుశాఖలో సర్వే ఆర్గనైజేషన్‌కు చెందిన డెప్టీ మెరైన్ సర్వేయరు శ్రీ డి. ఎస్. రావత్ ముప్పయి మంది సిబ్బందితో కృష్ణాపట్నంలో మకాం చేసి వున్నాడు. సర్వేపని జరుగుతూంది.

—కొరవ 6వ పేజీలో

కావలి దుస్థితి

[5వ పేజీకొరవ]

అర్ధరాత్రి సమయంలో వెలుపలికి రాగా కర్రతో కొట్టారట విధివశాన ఆ కర్ర తలుపుకు తగలడంచేత దెబ్బ తప్పుకున్నాడు. అదేరోజు కాలనీలో రామసింగ్ అనే టీచరు ఇంట్లో దాదాపు 3, 4 వేలు సొత్తు దోచుకోవడమేకాక కర్రతో చేతిమీద బలంగా కొట్టి గాయపర్చారు. మరొక యింట్లో చంపుతామని కత్తిచూపారట. జనతాపేటలో కొందరు రెక్కలుకర్పు రాత్రుళ్లో నిద్రమాని గస్తీతిరుగుతున్నారట. ప్రజలు భయభ్రాంతులై ఉన్నా మున్సిపాల్టీ వారు దీపాలవిషయం ఆలోచించినట్లులేదు.

బస్టాండులో గత్తుకంపు-మురికి గుంటలు

కొన్ని వార్డుల్లో వీధులు దిమ్మరమే లేదు. రేడియో సైరను నోరుమెదపి అరుమాసాలైంది. చేపల మార్కెట్టు మామూలు ఫెనాయిల్ వేసి కడిగి ఎంతకాలమైందో! ప్రత్యేకంగా మాంసం మార్కెట్టు ఉన్నా మత్స్య మాంసాలను ట్రంకురోడ్డులో పెట్టి అమ్మడం చూపరులకు ఎబ్బెట్టుగా అనిపిస్తుంది. నెల్లూరు బస్టాండులో ప్రయాణీకులు, ఎండ, వానలకు తలదాచుకోడానికి కాని, కుదురుగా కూర్చోడానికికాని అవకాశం లేదు. చుట్టూ గత్తుకంపు, మురికి గుంటలు!

దోమలకు స్థిరస్థావరమైంది!

ప్రపంచంలోని రకరకాల దోమలు కావలి పట్టణం వాసయోగ్యమని తలచి స్థిరనివాసం ఏర్పరచుకున్నట్లుంది సామాన్య పౌరుడికి తిండికొరత కల్గినా భరించాలేదుకాని, ఈ దోమలవల్ల రాత్రిపూట నిద్రకూడా కరవైంది. టవున్‌లో 3, 4 శాతం మనుష్యులు దోమకాటుతో, బోదకాళ్ళతో, మలేరియా జ్వరాలతో బాధపడేవారు కన్పిస్తారు. డ్రైనేజి సౌకర్యం లేకుండానే పురపాలక సంఘంవారు అక్కడక్కడ మురుగుకాల్వలు కట్టడంచేత దోమలకవి ఆవాసస్థలాలై ప్రజల రక్తాన్ని త్రాగుతుండలవాటుపడి, ఏసిరినా కదలడంలేదు. మున్సిపాల్టీవారు అట్లాంటిచోట డి. డి. టి. మందైనా కొట్టించరు.

రెండంకణాల గదిలో 5 క్లాసులు!

టవున్‌లో 15 ప్రాథమిక పాఠశాలలు వున్నాయి. అందులో రెండుమాత్రం మున్సిపాల్టీవారి సొంత భవనాల్లో ఉన్నాయి. తక్కినవన్నీ అద్దె యిండ్లే; బందిలదొడ్లే కొన్నిటికి తలుపులు లేవు. ఒకస్కూలుకు పైన కప్పేలేదు వడ్డపాళెం స్కూలు నేలమట్టమై 6 మాసాలైనా ఆనుకున్నవారు లేరు. అక్కడ పిల్లలు లేరు; అయినా ఆ స్కూలు పేరుతో ఒక అయ్యవారికి జీతం ఇస్తున్నారట. హరిజనపాళెం స్కూలుకు బాడుగ చెల్లించి రెండు సంవత్సరాలైందట. లేకమంటే లేవరు; బాడుగ యివ్వరు; ఏమిటీ అన్యాయమని ఆ యింటి వీడదాలు కొట్టుకుంటున్నది. అరుంధతీపాళెంలో 2 అంకణాల ఒకే గదిలో 5 తరగతులు జరుగుతున్నాయి. పిల్లలు జానెడెత్తు దుమ్ములో కూర్చుంటారు. 80 మంది పిల్లలు క్రిక్కిరిసి కూర్చోడానికి రూము సరిపోతుంది. ఇక అయ్యవార్లు గదువుచెప్పేదెట్లాగో, పిల్లలు వినేదెట్లాగో భగవంతుడికే ఎరుక. అయ్యవార్లకు 2, 3 సంవత్సరాల నుండి ఇంక్రిమెంటే లేదట. ఏమిటీ ఘోరం?

కాన్పులకుకూడా మగడాక్టరే!

లేడీడాక్టరు రిటైరు అయ్యి 3 మాసాలు దాటినా మరొకరు ఆస్థానంలో నియమితులుకాలేదు. ప్రతిరోజూ హాజరయ్యే 300 మంది స్త్రీ రోగులను నర్సులు చూడవలసిందే! కాన్పులు, స్త్రీల ఆపరేషన్లు వగైరాలు మగడాక్టరే చెయ్యవలసివస్తున్నది. ఇష్టంలేనివారు నర్సింగ్‌హోంలు ఆశ్రయించి నానాబాధలు పడుతున్నారు. అర్హత కలిగి ఉద్యోగాలు లేనివారెందరో ఉండగా డి.యం.ఓ. గారు ఆ స్థానాన్ని భర్తీచెయ్యడానికి డైరెక్టరెందుకు పర్మిషన్ ఇవ్వడంలేదో తెలియదు.

ప్రకటన

నెల్లూరు టౌను, కాపువీధి కాపురస్తుడు ముమ్మారెడ్డి ఆదినారాయణరెడ్డిగారు తన తాలూకు మూసాత్తు స్థిరచరాస్తులలో యీ దిగువ షెడ్యూలుచేసిన యేలూరు సరోజనమ్మకు నగముహక్కు చెల్లించినట్లు అగ్రిమెంటు చేసియుర్చి అందుకు భిన్నముగా ప్రవర్తించినందుకు సదరు సరోజనమ్మ నెల్లూరు సబుకోర్టులో దావా చేసి పెండింగులోవున్నది. ఇక్కాకు సదరు ఆదినారాయణరెడ్డి సదరు సరోజనమ్మ హక్కులకు భంగముచేయదలంచి తన తాలూకు యావదాస్తిని విక్రయించదలెనని దురుద్దేశ్యముతో విక్రయ ప్రయత్నములు చేయుచున్నట్లు తెలిసినది. యావన్మందికి ఇందువలన తెలియచేయుడమేమనగా ఎవరైన సదరు ముమ్మారెడ్డి ఆదినారాయణరెడ్డి వలన విక్రయములు చేసుకొనిన సదరు దావాలో పార్టీలుచేర్చి సదరు విక్రయములు రద్దుచేసుకోబడును

యేలూరు సరోజనమ్మ

ఎడ్యుకేషనల్

గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రికగనైజుడు ఇండియన్ సర్వేయింగ్ మెన్సిరేషన్, ఎప్లైయిడ్ మెకానిక్ ట్రయినింగ్ యూనిట్‌లో 9 నెలలు శిక్షణ పొందుటకు S·S·L C., P U.C. చదివిన అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడు చున్నవి. మెరిట్ స్కాలర్‌షిప్పులు గలవు ట్రయినింగ్ అనంతరము బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్స్, ఎస్టిమేటింగ్ అసిస్టెంట్సు, సర్వేయింగ్ లెవలింగ్ జూనియర్ అసిస్టెంట్సుగను నెల 1 కి రూ 210– లపై ఉద్యోగమును పొందెదరు. ఇద్యాపురం, గుడివాడ, తిరుపతి, విజయవాడలలో ట్రయినింగ్ పొందెదరు. అప్లికేషను వివరములు రూ. 2-00 ఎం. ఓ. చేసి పొందవచ్చును

ప్రిన్సిపాల్,
ఇండియన్ సర్వేయింగ్ మెన్సిరేషన్,
ఎప్లైడ్ మెకానిక్ యూనిట్,
ఆర్యాపురం, రాజమండ్రి–1.
తూర్పుగోదావరిజిల్లా.

రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

నెల్లూరు.

S· B· 18వ డ్రా 11-11-74

బహుమతి రు 100/- వంతున
35 శిఖాళం వెంకటరామారావు, జొన్నలకూరు
113 యం. వి. నరసింహారావు - నెల్లూరు

R. S. B.

48 వ డ్రా 16-11-74

బహుమతి రు 300/- వంతున
106 మోటుపల్లి రుక్మిణాయి, W/o ఆంజనేయులు, కలువాయి
1395 అనుమకొండ రామదాసు-నెల్లూరు
662 కాటుశెట్టి వెంకటచలమయ్య, చింతలాత్మకూరు
65 ఆంధ్ర మెడికల్ ఏజన్సీస్ - నెల్లూరు
254 సూరిశెట్టి సుబ్బరాయుడుశెట్టి, మైపకూరు

ఏ. సూర్యనారాయణ
మేనేజింగు పార్టనరు

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 20–00
6 మాసములకు	రు 11–00
విడిప్రతి	0–40

డైబిటాల్

అతిమూత్రము, మధుమేహమువలన ఐదమ రక్తము, మూర్ఛము, అత్రకము, మొ॥ చేరియున్నవి. అనుభవ సిద్ధ్యామృతప్రదనిదానిపన్నది వర్ణించను. 10 తో. రు. 10-25.

ఏ. యస్. ఫార్మా,
రాయాజీవీధి - నెల్లూరు.

కోవూరు. డి. ము కోర్టులో

కావలి ఎస్. సి. 34/70 ఐ. ఏ. 25/74 టంగుటూరి పెదరామయ్యశెట్టి అండ్ సన్స్ కంపెని భాగస్తులు ఆమూలా సూర్యాద్రి– –వాది.

అటా వెంకయ్య –ప్రతివాది.

అటా వెంకయ్య, వతమట గోగులపల్లి కోవూరుతాలూకా గారికి.

ఈ నెంబరున కోర్టువారు నీకు సీల్ నోటీసు నిమిత్తం వాయిదా 17-12-74 తేదీ వున్నందున ఆరోజు పగలు 10 గంటలకు సై కోర్టులో హాజరు కావలెను. లేని యెడల ఎక్స్‌పార్టీగా తీర్మానించబడునని తెల్పడమైనది.

—కర్పూరం శ్రీనివాసమూర్తి, అడ్వకేటు.

అమ్మకమునకు

రన్నింగ్‌లోవున్న ఐస్‌కెండి మిషన్లు మెల్కో సెట్టు 1, క్రిస్టర్ సెట్టు 1 అమ్మకమునకు వున్నవి. కావలసినవారు

జయరాం అండ్ కో
సోడా ఫ్యాక్టరీ-నెల్లూరు

వారిని కలుసుకొనవలసినది.

In the court of the District Judge (Motor Accident Claims Tribunal) Mahabubnagar
O. P. No. 21 of 1974

Kannamma and other —Petitioner.
The Custodian General M/s Calcutta Insurance —Respondents.

To.
2) D. N. Krishnamurthy Lorry owner, 20-6-19 Hasankhan St. Mittoor Chittoor A. P.
3) Subrahmanya Reddy s/o Narayana Reddy, 27 years Lorry driver R/o at present Mittveedhi. Chittoor.

Whereas the above named petitioners have made application to this court for compensation under section 110:A of the Motor Vehical Act. You are hereby warned to appear in this court in person or through advocate duly instructed on the 28th day of November, 1974 at 11-00 O' clock in the fore-noon to show cause against the appli:cation will be heard and determined exparte.

By order of the court.
—V. Ramachandrareddy
Advocate.

ప్రకటన

కోవూరు తాలూకా, గంగవరం గ్రామ కాపురస్థురాలు గెద్ద చంద్రయ్య భార్య కనకమ్మ అను నేను యిందుమూలముగా యావన్మందికి తెలియచేయునది యేమనగా— నేను నా తమ్ముడు తలారి వెంకయ్యకు యిదివరలో నాకు వుండబడిన స్థిరాస్తిని సర్వహక్కులతోటి రిజిస్టరు సెటిల్‌మెంటు పత్రంద్వారా చెందచేసియున్నాను. అందుమీదట నా అన్న తలారి పోలయ్య, వీరి కుమారులు చినవెంకయ్య, మస్తానయ్య నవరు పోలయ్య బావమరది కాకాణి రామచంద్రయ్యలు నన్ను ఒంటరిగా బలవంతపరచి అక్రమముగా బ్లాంక్ వైట్ పేపర్ మీద నా వేలిముద్రలు తీసుకున్నారు. యీ విషయమును గురించి నా తమ్ముడు తలారి వెంకయ్య కోవూరు పోలీసువారికి రిపోర్టు కూడా యిచ్చియున్నాడు. సదరు కాగితములు నావద్దనుంచి బలవంతముగా తీసుకొన్నందున వాటిమీద ఎవరు ఏవిధమైన దస్తావేజులు, అగ్రిమెంట్లు, ప్రోనోట్లు వగైరా సృష్టించినయెడల అవి చెల్లనేరవు. నన్నుగాని, నా ఆస్తిమీదగాని బద్ధగించవు.

ఇట్లు,

గెద్ద కనకమ్మ. (కపాని)

కావలెను

అసిస్టెంట్ ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, డెప్యూటీ ఆఫీస్ అసిస్టెంట్లు, టెక్నికల్ ఇన్స్, ఎకౌంటెంట్స్ డిమానుస్ట్రేటర్స్‌గను పనిచేయుటకు అభ్యర్థులు కావలెను. అప్లికేషను, వివరములు 0-50 నయాపైసల కవరు పంపి పొందవచ్చును.

ఎడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్,

C. I. T. Marine, Auto Technology,

సుంకి పేట, రాజమండ్రి-1

తూర్పుగోదావరిజిల్లా.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో

ఇ. పి. 68/73 ఒ. ఎస్. 131/59

నెల్లూరు మునిసిపల్ కౌన్సిల్ —పిటిషనరు

వెంగళంశెట్టి రామకృష్ణయ్య —రెస్పాండెంటు

ఈ నెలకున డిక్రి బాకీకి రెస్పాండెంటు తాలూకు నెల్లూరు మునిసిపల్ నె 18 రు వార్డులోని డోర్ నె 114 రు గల షుమారు 3 అంకణముల పెంకుటి యిల్లును తే 23-12-74 దిన పై కోర్టువద్ద యీ మునేయబడును. పిటిషనరు కిమ్మత్తు రూ 350-00 లు అమీనాకిమ్మత్తు రూ. 700-00 యీలము మునిసిపల్ టాక్సు బాకీ రూ 49-56 పైసలకు లోబడి జరుపబడును.

—మేనకూరు మోహనరామరెడ్డి,

పిటిషనరు అడ్వొకేటు.

ఆళ్ళగడ్డ మునసబ్ కోర్టులో

ఇ. పి. 64/73 ఒ. ఎస్. 179/72

కాయూరు వెల్లారెడ్డి —డి. హో.

తుంగకమాండ్లక్రింది నడిపివు శేన్‌సాబ్ సన్ ఆఫ్ పెద్దన్న సాకిన్ పి. చింతకుంట్లగ్రామం ఆళ్ళగడ్డ తాలూక. —జె డి.

పై అమలు అర్జీలో డి. హో. స్వంతసవాలుకున్ను, మరియు అమలు అర్జీలో మది పులు తగ్గి దమనిన్ని ఇ పి 223/74 ఐ. ఎ 224/74 అర్జీలు దాఖలుచేసినాడు. నీకు ఆక్షేపణ వున్నయెడల 28-11-74 తేదీ కాయిదావున్నది నీకు ఆక్షేపణ వున్నయెడల పైతేదీన పైకోర్టులో హాజరై తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షముందు విచారించి తీర్మానింపబడును.

— జె. వి. సుబ్బారెడ్డి, డి.హో. అడ్వకేటు

వసతిగదులు

విశ్రమయిన గదులు, నవీన వసతులు గలవి 1 వారం, 2 వారాలు, నెలవరకూ తాత్కాలికముగా వ్యాపారస్తులకు విద్యార్థులకు మొదలైన వారలకు నెల్లూరు ఉడ్‌లాండ్స్ లాడ్జి సమీపముగా గదులు బాడుగకు యివ్వబడును. కావలసినవారు ఉడ్‌లాండ్స్ లాడ్జి మేనేజరుతో సంప్రదించవలెను.

—అడ్రసు—

ఉడ్‌లాండ్స్ లాడ్జి

తిప్పరాజువత్రం నోటీసుబోర్డు ఎదురువీధి నెల్లూరు.

యలమంచిలి ప్రి. డి. ము కోర్టులో

ఒ. ఎస్. 335/71 ఇ. పి. 101/74

సుంకర వెంకయ్యమ్మ —డి. హో.

మైలారు చినముసిలి —జె. డి.

పై నెంబరు డిక్రీబాకీ ఈ క్రింది షెడ్యూలుఆస్తి పైకోర్టువారిచే 16-12-74 తేదిని ఉదయం 11 గంటలు లగాయితు వేలం వేయబడును, వలయువారు పాడుకొనవచ్చును.

—షెడ్యూలు—

విశాఖపట్నంజి॥ యలమంచిలి సబ్‌డి॥ యిలాకా చినగుమ్ములూరగ్రామం తాలూకు

1. పట్టానెం 283, యస్. నెం 341, య 6-41 ట్లు పల్లం భూమిలో ప్రతివాది జె. డి. కు హక్కుగల య 0-75 ట్లు, లేక 0-304 హె. రూ 10-83 లు పన్ను చెల్లే 4 ప్రతులుగానున్న భూమి.

1 వ ప్రతి– సుమారు య 0-20 ట్లు హె. 0-081 హద్దులు:– [తూ] మైలారు వెంకన్నజి [ద] యీ సన్యాసిజి [ప] యీ అప్పలస్వామిజి [ఉ] యీ పోతురాజుజి. తనఖాకు లోబర్చకుండా అమీను విలువ రూ 1000-00 లు.

2 వ ప్రతి– సుమారు య 0-15 ట్లు. లేక హె 0-061 లు హద్దులు:– [తూ] మైలారు వెంకన్నజి, [ద-ప] మైలారు పోతురాజుజి. [ఉ] మైలారు సన్యాసిజి, తనఖాకు లోబర్చకుండా అమీనువిలువ. రూ 750-00 లు.

Subject to Mortgage of Rs 13-00. D/ 3-7-71 with Interested at 12% on both the Items 1, 2 Value of both the items as per- DHs, Rs 50-00

3 వ ప్రతి– సుమారు య 0-19 ట్లు హె 0-077 హద్దు :– [తూ] మైలారు సన్యాసిజి [ద] మైలారు అప్పలస్వామిజి, [ప] మైలారు మహాలయ్యజి [ఉ] మైలారు పోతురాజుజి. డి.హో. విలువ: రు 380-00 అమీను విలువ: రూ 950-00 లు.

4 వ ప్రతి– సుమారు య 0-21 ట్లు. హె 0-085 లు. హద్దులు: [తూ] మైలారు పోతురాజుజి, [ద] యీ కొండబాబుజి, [ప] యీ మహాలయ్యజి [ఉ] యీ పోతురాజుజి. డి. హో. విలువ : రూ 420-00 అమీను విలువ: రూ 1050-00 లు.

2. పట్టానెం 504, యస్. నెం 89-7, య 1-36 లు హె 0-551 లు రు 3-98 పన్నుచెల్లే మెట్టుపూరా శేతు హద్దులు:– [తూ] మైలారు పోతురాజుజి [ద] గెడ్డ [ప] మైలారు ముసిలిజి, [ఉ] పశువుల గోర్జ. డి. హో. విలువ: రూ 860-00 లు అమీనా విలువ: రూ 2040-00 లు

3. పట్టానెం 504, యస్. నెం 329-9 య 0-29 ట్లు, హె 0–117 లు గల నివేశనంకు హద్దు :– [తూ] మైలారు చిట్టిబాబుజి [ద] కంజే ముసిలిజి (కంజే ముసిలి) [ప] కుకకల స్మశానం [ఉ] గెడ్డ. డి. హో. విలువ : రూ 200-00 లు అమీనా విలువ : రూ 435-00 లు.

—ఎ. వెంకటరావు, బి. ఎ., బి ఎల్.

డి. హో. త. అడ్వొకేటు

70 ఏళ్లనాటిమాట [3-వ పేజీ కొరవ]

దేశీయుడు ప్రతిపాదించాడు. ఆనాటి వి. ఆర్. హైస్కూలు హెడ్మాస్టరు ఎ. సంతాన రామయ్యంగార్ అతీర్మానాలను బలపరచాడు

మద్రాసు-పచ్చయప్ప కళాశాల ఉపాధ్యాయుడు కె ఎ. వీరరాఘవాచారియార్ మరొక తీర్మానంతెచ్చాడు నెల్లూరుజిల్లా లోకల్‌బోర్డులు పదువుసంధ్య మీద చాలా స్వల్పధనాన్ని వెచ్చిస్తున్నాయని, ప్రభుత్వం నిర్దేశించిన కనీస మొత్తంకంటే చాలా తక్కువ ఖర్చుచేస్తున్నాయని ఆయన విమర్శించాడు కావలి, కందుకూరు, గూడూరు అల్లూరు, బుచ్చి, కోవూరు వంటి ముఖ్య కేంద్రాల్లో సెకండరీ స్కూళ్లను ప్రారంభించాలని తీర్మానంలో కోరారు.

ఈ రెండు తీర్మానాలమీద జరిగిన చర్చలో అల్లూరు భూస్వామి కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డి జిల్లా బోర్డును, నెల్లూరు తాలూకాబోర్డు అధ్యక్షుణ్ణి దుమ్మెదులిపేశాడు కావలిసెకండరీస్కూలు స్థాయితగ్గించి హయ్యర్ గ్రేడ్ ఎలిమెంటరీస్కూలుగా మార్చాలని నెల్లూరు తాలూకాబోర్డు అధ్యక్షుడు ఒక సమావేశంలో ప్రతిపాదించాడట ఆదినారాయణరెడ్డి ఆ సూచనను వ్యతిరేకించి, కావలి స్కూలు చాలాకాలంగా ఉన్నత ప్రమాణాలను నెలకొల్పి ఉత్తమ స్థాయిలో నిర్వహింపబడ్తూ వని; దాన్ని ప్పుడు ప్రాథమిక పాఠశాలగా తగ్గించడం అప్రాంతానికి తీరని అపచారం చెయ్యడమేనని ఘాటుగా వాదించాడట.

కడకాప్రతిపాదన ఓటింగుకు వచ్చిందట. సమావేశానికి పదిపన్నెండు సభ్యులు హాజరైతే అందరూ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటు చేశారు. అధ్యక్షుడు ఏకాకి అయిపోయాడు ఐతే ఆయన మినిట్స్ పుస్తకంలో ఆ వివరాలు నమోదు చెయ్యకుండా, కావలిస్కూలును ప్రాథమిక పాఠశాల చెయ్యాలనే తీర్మానానికి 'మెజారిటీ సభ్యులు' వ్యతిరేకంగా ఓటు చేశారని అంటూ, జిల్లాబోర్డు అధ్యక్షుడు సలహా కోరడమైంది– అని రాశాడట. వెంటనే ఆదినారాయణరెడ్డి– ''అయ్యా, మెజారిటీ అంటే లాభంలేదు; ఒక్క ఓటు అదనంగా వచ్చినా మెజారిటీయే. ఇక్కడ తమరు తప్ప సభ్యులందరూ తమ తీర్మానాన్ని వ్యతిరేకిస్తున్నారు; దయచేసి ఆమాట పుస్తకంలోకి ఎక్కించండి''– అని కోరాడట. అధ్యక్షుడు అట్లాగే చేస్తానని మాటయిచ్చి గప్‌చిప్‌గా వుండిపోయాడట.

తర్వాత కొన్నిరోజులకు జిల్లాబోర్డు సమావేశం జరిగింది. ఆదినారాయణరెడ్డి అందులోనూ సభ్యుడే. సమావేశం జరుగుతుండగా అప్పటికప్పుడొక సప్లిమెంటల్ అజెండా ప్రవేశపెట్టారు; అందులో కావలి స్కూలు విషయం వుంది. అది చర్చకు వచ్చినప్పుడు తాలూకాబోర్డు అధ్యక్షుడు స్కూలు స్థాయి తగ్గించాల్సిందిగా కోర్తూ రాసిన జాబు చదివారు. అందులో–కావలి నెల్లూరుకు చాలా సమీపంలోవుంది; రెండు గంటల ప్రయాణమే. పైగా కావలీయులంతరూ ధనికులు. తమ బిడ్డలను చదివించుకోవాలంటే నెల్లూరికి పంపుకోగల స్తోమత కలిగినవారు– అని రాశాడు తా. బో. అధ్యక్షుడు. అంతేకాని, ఈ విషయం తా. బో. సమావేశంలో చర్చకు వచ్చిందనికానీ, సభ్యులందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించారనికానీ, తీర్మానం దారుణంగా వీగిపోయిందనికానీ అందులో మాటవరసకైనా, మర్యాదకైనా పేర్కొనలేదు. ఆదినారాయణరెడ్డి జి. బో. సమావేశంలో ఈ కథంతా వివరించి కావలి స్కూలుకు అన్యాయం చెయ్యొద్దని తీవ్రంగా వాదించాడట కాని లాభంలేకపోయింది. తా. బో. అధ్యక్షుడి ప్రతిపాదన ఓటింగుకు పెట్టారు; మూజ్జాలుగు ఓట్లతో నెగ్గింది.

ఈ ఉదంతాన్ని ఆదినారాయణరెడ్డి జిల్లాకాన్ఫరెన్సులో చెప్పి, ఆరోజు జి బో సమావేశంలో కావలి స్కూలు భవిష్యత్తు చర్చకు వస్తుందని ముందుగా తెలుసుంటే స్కూలు అభిమానులు, సానుభూతిపరులు సమావేశానికి హాజరై, పాఠశాలకు అన్యాయంజరక్కుండా చూచేవారు–అని బాధపడ్డారు

ఒకనాటి కావలిస్కూలు హెడ్మాస్టరు కె ఎ వీరరాఘవాచారియార్ ఆస్కూలు సాధిస్తున్న అభివృద్ధినిగూర్చి చక్కగా వుపన్యసించాడు. కావలియూనియన్ అధ్యక్షుడు, లాయరు-వెన్నెలగంటి కృష్ణస్వామిరావు స్కూలుస్థాయి తగ్గించడంవల్ల కావలీయులెన్నిబాధలకు గురవుతున్నారో వివరించాడు. అంతటితో విద్యావిషయిక చర్చ ముగిసింది.

. . .

మొట్టమొదటి జిల్లాకాన్ఫరెన్సులో చిట్టచివర చర్చకువచ్చిన అంశం-దురాక్రమణలు. నెల్లూరు మునిసిపాలిటీ దురాక్రమణల తొలగింపులో కఠినం, నిర్దాక్షిణ్యంగా వ్యవహరిస్తూ వున్నారు ప్రతినిధులు ఇరుకువీధుల్లోతప్ప మిగతా చోట్ల దురాక్రమణలు తొలగించకూడదని; ఇరవయ్యేళ్ళుగా ఆక్రమించుకున్నవారివద్ద కొద్దిపాటి బాడుగవసూలుచేసి, వాటినట్లాగే కొనసాగనివ్వాలని వి అప్పాస్వామిఅయ్యర్ ఒక తీర్మానం ప్రవేశపెట్టాడు; సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది.

సమావేశంలో ఎవరూ విప్లవకర భోరణులు ప్రదర్శించనందుకు అందరూ హర్షం వెలిబుచ్చారు అంతటితో మొట్టమొదటి నెల్లూరుజిల్లా కాన్ఫరెన్సు దిగ్విజయంగా సమాప్తమైంది.

—గోపాలకృష్ణ

— —

ఇందిరాగాంధీ-జయప్రకాష్

(3వ పేజీ కొరవ)

ఒక్క జయప్రకాశ్ సాహసం చాలదు.

1969 లో ఇందిరాగాంధి ఇంద్రజాలిక దర్శను జరిపింది; సామాన్యులకు ఆశలు రేకెత్తినవి; కడకు సంపన్నులు భద్రంగా, పదిలంగా పనులు చేసుకుంటూ, చేయిందుకుంటూ పోతున్నారు. ఈ సంపన్నులలో స్మగ్లర్లుకూడా వున్నారు. కారణం? సమాజంలో పరిపూర్ణమైన పరివర్తనను కాంక్షించేవారిని దూరంగానేవుంచి, కన్సర్వేటివ్ శక్తు-నే దగ్గరదీసి, వాటికే సదుపాయాలు సమకూర్చి భారత ప్రభుత్వం ప్రజలకు దూరమైనది.

1974 లో జయప్రకాశ్ విజృంభించాడు. ఇదీ మహేంద్రజాలమే. సామాన్యమైనదికాదు. కాని, దేశంలోని రాడికల్ శక్తులను గట్టిగా కల్పుకుని పరివర్తనకై పోరాడితేనప్ప ఆయన ఉద్యమం ఫలించదు.

. . .

ఈ పంక్తులు వ్రాసే సమయానికి అందిన వార్త శుభవార్త. తనమీద లాఠీ విసురుడుజరిగిందని జయప్రకాశ్ అన్నాడు గనక 'చింతిస్తున్నాము' అని గృహమంత్రి అన్నాడు. మన ప్రజాస్వామ్యాన్ని రక్షించగల్గేది ఇటువంటి పలుకులు. ప్రతిపక్షాల శక్తికి ఇదొక నిదర్శనం.

. . .

దేశంలో ఆర్థికంగా పరిస్థితిని మెరుగుపరచడానికి పాయ్ పథకం ఒకటి వస్తున్నది. దానితోబాటు మనం ఒక కొత్త మాటను వింటున్నాం:– ఇండస్ట్రియల్ కల్చర్, పారిశ్రామిక సంస్కారం. ఉత్పత్తి చక్కగా జరగడానికై వుండే అడ్డంకులను తొలగించి, కావలసిన సదుపాయాలను అధికంచేస్తారు వ్యవసాయాభివృద్ధికవసరమైన వస్తువులకు ఇందులో ప్రాధాన్యం ఇస్తారు. ఇది ఎప్పుడో చేయవలసినది. దాహమైనప్పుడైనా బావి తవ్వుతున్నారు– ఇదీ కొంతనయమే!

. .

ఇది విన్నారా?

★ హిందూమహాసముద్రంలో యుద్ధనౌకల సమస్యను ప్రపంచ సంస్థలో చర్చకు తెచ్చి, ఆ స్థాయిలో దాని పరిష్కారం కోరవలెనని మన ప్రభుత్వం నిశ్చయించుకున దని తెలిసింది ఈ గొడవను విగ్గరగా చర్చించిన ఒక ఢిల్లీసభలో దవాజ్ వ్యాటి చిదారు.

★ షేక్ అబ్దుల్లాతో సంప్రదింపులు ముగిసినవి. రాజ్యాంగంలో చేర్పులు, కూర్పులు లేకుండానే ఆయనను అధికారంలోకి తెస్తారు. ఐతే, ఈ ప్రతిపాదన పాకిస్తానుకూడా అంగీకరిస్తే మంచిదని షేక్ సాహెబ్ అభిప్రాయం ఇండియా – పాక్ ప్రభుల కాశ్మీర్ భాగాలను కల్పి, తాను పరిపాలించవలెనని అబ్దుల్లా అభిలాష. ఢిల్లీవారు కానితెచ్చుకున్న సమస్యల్లో ఇదొకటి. మొదట, చూడగా, దేశంలో ప్రజలు సాధారణంగా భావించే దానికి ఇండియా ప్రభుత్వమనే సంస్థ ఆలోచనకూ అనేకాంశాలలో సంబంధం కనిపించదు. కాంగ్రెసపార్టీ యం.పి. ల మౌనవ్రతం ఢిల్లీ ప్రభువులకు సమ్మతంగా వున్నదేమో కాని, ప్రజలు ఒకనాటికి ప్రభువులకూ వీరికి కల్పి పాఠం చెప్తారు సుమా! జాగ్రత్తగా మెలగడం మంచిది, ఎంతటి వారికైనా!

★ విశాఖ జిల్లా స్టీల్‌ప్లాంట్ వస్తుంది; ఆరవస్థాన్ ఆలసన! విశాఖ, శ్రీకాకుళం జిల్లాలలో విద్యార్థులు ఆందోళన ఆరంభించినారు. చిన్న స్టీల్‌ప్లాంట్ల పథకాన్ని కేంద్ర మంత్రివర్యుడు లోగా వివరించినపుడు, స్టీల్ నిపుణులు ఆ వివరణను అంగీకరించలేదు. పెద్దప్లాంటే స్టీలుకు అనుకూలంగాని చిన్నది కాదన్నారు. ఆ నిపుణులు, ఆటుపిమ్మట, అంతరంగికంగా ప్రభుత్వానికి తమ సమ్మతిని తెలియచేశారో యేమో మనకు తెలియదు. విశాఖ స్టీల్ ప్లాంట్ రాక తప్పదని హామీలు మనకు వస్తున్నవి. వస్తుందనే అనుకోవడం మంచిది–కాదని విలపించేకంటె!

— —

పంచాంగం

పూర్ణచంద్రగ్రహణము

29-11-74 తేదీ కార్తీక శుద్ధపూర్ణిమ. శుక్రవారము రాత్రి 7-30 గంటలుమొదలు 10-30గం. వరకు పూర్ణచంద్రగ్రహణము.

రాబోవు ముహూర్తములు

74 డిశంబరు 19,20,23,27,30; 75 జనవరి 2,4,6,8 తేదీలు పెళ్ళిళ్ళ వగైరా ముహూర్తములు.

నవంబరు తిథులు

23 శని	నవమి	సా. 4-36	గం.నె.
24 ఆది	దశమి	రా. 6-17	,,
25 సోమ	ఏకాదశి	రా. 7-41	,,
26 మంగళ	ద్వాదశి	రా. 8-43	,,
27 బుధ	త్రయోదశి	రా. 9-18	,,
28 గురు	చతుర్దశి	రా. 9-25	,,
29 శుక్ర	పూర్ణిమ	రా. 9-00	,,

—నిమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి

రమణారెడ్డి — హాస్యనటనకు మానా పెట్టాడు; నెల్లూరు మాండలికానికి ఖ్యాతి తెచ్చాడు!

"ఈ చెట్టాపట్టాలు గోయిందా!"— చాదావు పదిహేనేళ్ళనాటి మాటఱది. కాదు; పదిహేనేళ్లుగా తెలుగుజీవితంతో పెనవేసుకపోయినమాట. అమాట పల్కినమనిషికి మరణమనివార్యంకావచ్చు కానీ, అదిమాత్యం చిరంజీవి.

నిజానికి ఎంత నిస్సారమైన, పేలవమైవాక్యమది! ఆమాట రాసినప్పుడు రచయిత అందులో హాస్యం పొలువారగల దని ఊహించివుండడు. కానీ దానిప్రాణం పోసి, అందులో హాస్యం రంగరించి, తెలుగుదేశానికొని మంది తోడో యిచ్చి పోయిన ప్రతిభాశాలి శ్రీ టి వి. రమణారెడ్డి.

రమణారెడ్డి ఇరలేడు. యాభైనాలుగేళ్ళకే అయనకు మాకేళ్ళు నిండిపోయాయి. ఐతే 'బంగారుపాప',అందులో చిరసనాయిలు రామదాసు తెలుగువారి హృదయాల్లో చిరకాలం జీవిస్తాడు; పల్కరించినప్పుడల్లా చిరునవ్వులు చెలిగిస్తాడు!

తెలుగుసినిమా తెరమీదికి ఎందరెందరో హాస్యనటులు వస్తున్నారు, పోతున్నారు. కానీ రమణారెడ్డి స్థానాన్ని పూరించగల నటుడులేడు. హాస్యనటనకు ఒక మానా పెట్టిన నటుడాయన. తెలుగు హాస్యం అయనకెంతగానో రుణపడివుంటుంది.

హాస్యనటనలో రేలంగి, రమణారెడ్డి ఒక వినూత్నాధ్యాయానికి సృష్టికర్తలు. ఐతే ఇద్దరివీ విభిన్నధోరణులు; ఎవరిపారే వరిపూర్ణత సాధించిన ప్రత్యేక శైలులు.

రేలంగి హాస్యంలో అమాయకత్వానిది పైచేయి. అమాయకుడుగా,మొద్దబ్బాయిగా, అసమర్థ సజ్జనుడుగా రేలంగి తనకుతానే పాటిఅయిన నటుడు. రమణారెడ్డి శైలి అందుకు పూర్తిగా విరుద్ధం. హాస్యంగానే కనిపిస్తుంది; కానీ అందులో క్రూరత్వం వుంటుంది. పైకి తమాషాగావుండే దుష్టుడి పాత్రలకు రమణారెడ్డి పెట్టింది విద్య. నవ్వుకూ నవ్విస్తూనే గోతులుతీసేరకం పాత్రలకాయన జీవంపోశాడు.



హాస్యంకోసం గంతులు వెయ్యడం, కోతిచేష్టలుచెయ్యడం రమణారెడ్డినటనలో కనిపించవు. అతిసున్నితమైన హాస్యం, అతి సహజమైన హాస్యం అయనది.

రమణారెడ్డి నటుడుకాదు, కళాకారుడు. అపార నాటకానుభవంతో సినిమారంగం ప్రవేశించి, చిన్నచిన్న పాత్రలనుండి వ్యధానపాత్రలదాకా పెరిగినవాడు. సినీ ప్రేక్షకులకాయన హాస్యనటుడుగానేతెలుసు. కానీ నెల్లూరు వాడుకభిమానులకాయన విషాదపాత్రలెంత హృద్యంగా నటిస్తాడో కూడా తెలుసు. ఆత్రేయ 'ఎగిరిపోయే'లో తండ్రిపాత్ర వేసేవాడు, కాను ఏడ్వకుండా ప్రేక్షకుల్ని ఏడ్పించేవాడు.

రమణారెడ్డి నెల్లూరు వి. ఆర్. కాలేజి విద్యార్థి. తర్వాత కొనిటీ ఇన్స్పెక్టరుగా పనిచేస్తూండేవాడు. ఆత్రేయ, పాకాడ్వార్ వంద్యశేఖరం తదితరులతో కలిసి నాటకాలు ప్రదర్శించేవాడు. వంద్యశేఖరం నాటకప్రదర్శనలొక ఉద్యమం చేసి, తక్కువ ఖర్చుతో ఊరూరా యిచ్చిన ప్రదర్శనల్లో రమణారెడ్డి పాల్గొనేవాడు. రమణారెడ్డి స్వగ్రామం నెల్లూరు కాలూరా జగదేవిపేట.

తెలుగు సినిమారంగాన్ని కృష్ణ, గుంటూరు శిల్పాలభాష పరిపాలిస్తుంటే, అందులో నెల్లూరు యాసను వ్యవహారంలోకి తీసుకొచ్చి యావదాంధ్రదేశాన్ని రంజింపచేసిన నెల్లూరీయుడు రమణారెడ్డి. 'బంగారుపాప' అందుకొక ఉదాహరణ.

హాస్యం బహునరీ అయిపోతున్న రోజులివి. పాత పిడిబాగవతాల్లో శేషగా డికీ మన సినిమాల్లో హాస్యనటులకు భేదం వుండడంలేదు. హాస్యంఅన్నది అపహాస్యానికిదారితీసి, ఏహ్యాంకల్గించేదశకు దిగజారిపోయింది. ఈ స్థితిలో రమణారెడ్డి వంటి మహానటుడు రాలిపోవడం తెలుగు ప్రేక్షకుల దురదృష్టం.

ఈ రచయితకొక కోరికవుండేది. గరికపాడ 'కన్యాశుల్కం' మళ్ళీ ఎవరైనా

—కొరవ 10వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

ఎ. దయాకరరెడ్డి బుచ్చి

ఇటీవల అనేకచిత్రాల్లో పాడుతున్న ఎల్. ఆర్. అంజలి ప్రముఖగాయని ఎల్. ఆర్. ఈశ్వరికి...?

★ చెల్లెలే!

వి. రామగోపాల్ గూడూరు

కృష్ణ పుణ్యామా అంటూ తెలుగులో సినిమా స్కోప్ చిత్రం మాదలోచున్నాం. దిగతా వాళ్ళెవరూ అమాపే అనుకోరేమండీ?

★ కృష్ణ అయినా 'దేవదాసు'తో సరి!

ప్రకాష్ సూళ్ళూరుపేట

అందాలనటుడు హరనాథ్ ఎక్కడున్నాడు?

★ ప్రస్తుతం 'రారాజు క్రిస్తు' చిత్రంలో ప్రముఖపాత్రను ధరిస్తున్నాడు.

జి మధురెడ్డి ఉప్రూలె (ఎం.పి.)

'ప్రేమలు-పెళ్ళిళ్ళు'లో నాగేశ్వరరావు జయలలితను ప్రేమించి, చివరకి కారదపు పెళ్ళాడ్తాడు. నిజంగానే అట్టా జరిగితే అది సమంజసమంటారా, ద్రోహమవుతుందా?

★ జయలలితలా ప్రవర్తిస్తే సమంజసమేనంటారు!

బి. రమణయ్య చిరికి

కృష్ణ 'దేవదాసు' విజయవంతమౌతుందా?

★ ఆర్థికంగా తప్పక విజయవంతమవుతుంది.

ఇ. సుబ్బారావు సూళ్ళూరుపేట

జయలలిత,సూర్యకాంతం ఏమయ్యారు?

★ ఉన్నారే!

జి. కొండయ్య నెల్లూరు

అక్కినేని నటించిన 'దేవదాసు'ను రామానాయుడుకొని, కలర్‌ఫిల్మ్ చేస్తున్నాడా?

★ అబద్ధం.

సిహెచ్. మాలకొండయ్య చిర్రికూరపాడు

తెలుగు పరిశ్రమల్లో నటుల్లో నాగేశ్వర్రావు, నటీమణుల్లో వాణిశ్రీ ఎక్కువ డబ్బు కిసుకుంటారని విన్నాను నిజమేనా?

★ నిజమే.

ప్రశ్నలను....

పాఠకులు ప్రశ్నలను ఈక్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు

7—నాగేశ్వరరావు రోడ్డు.

టి. నగర్ మద్రాసు- 17.

బి. బ్రహ్మయ్య చిర్రికూరపాడు

నాగేశ్వరరావు, రామారావుల్లో ఎవరి చిత్రాలకు ఓపనింగ్ కలెక్షన్స్ ఎక్కువ? కృష్ణ, శోభన్‌బాబుల్లో ఎవరివి?

★ అయిద్దరి చిత్రాలకు ఓపెనింగ్స్ బాగానే వుంటాయి. మిగతా యిద్దరిచిత్రాల్లో కృష్ణ చిత్రానికి ఓపెనింగ్స్ వచ్చేవి. ఇటీవల అదీ పోయింది!

శ్రీధరరావు నెల్లూరు

'హారతి'లో కాన్వెంట్ టీచరుగా నటించింది మంజు భార్గవియేనా?

★ 'హారతి' నేను చూడలేదు. మంజు భార్గవి నటించినని విన్నాను.

ఎస్. విజయకుమార్ గూడూరు

'జగమేమాయ'లో నటించిన గిరిబాబు వృద్ధిలోకివచ్చాడు; మురళిమోహన్ మళ్ళీ కనిపించలేదు. అతని జాతకం అంతేనా?

★ 'తెనెమనసులు'లో కృష్ణ, రామమోహన్ నటించగా; కృష్ణ జాతకం బాగుంది;రామ్మోహన్ అంతులేదు. అంతే!

వి. హరిబాబు వీరంపల్లి

'సోమ'లో మాదిరి ఎక్కడైనా ముంగిసను పాము తరుముతుందా?

★ 'యుద్ధం' అంటే అదేకదా!

ఎస్. కె. హజరత్ తురిమెర్ల

గగనమార్గాన విహరించే రాకెట్లకు, నెరమీద తారలు ధరించే రాకెట్లకు తేడా?

★ అవి పైకి చూసుకుపోతే, ఇవి ముందుకు చూసుకు వస్తాయి!

టి. జ్యోతిబాబు కందుకూరు

'చిత్రమయి' అనే పత్రిక నిల్చిపోయిందా? కారణం?

★ ఆర్థిక యిబ్బందులే కారణం!

ఎస్. వి భానుమూర్తి నెల్లూరు

వెనకటిరోజుల్లో సినిమాలకు ఎక్కువ పబ్లిసిటి ఇవ్వకపోయినా వ్యాపారంతో నిల్చేవి. ఈ రోజుల్లో రేడియో, పత్రికలు, వాల్ పోస్టర్లు వగైరాలద్వారా ఎంత ప్రచారంచేసినా డబ్బులు అర్జెంటుగా ఇంటి మొహం పట్టున్నాయి. కారణం?

★ అరోజుల్లో విడుదలయే చిత్రాలసంఖ్య తక్కువ. కాబట్టి పోటీకూడా తక్కువ. ఈ రోజుల్లో వారానికి రెండుచిత్రాలు విడుదలవుతున్నపుడు, పోటీ ఎక్కువగా ఉన్నప్పుడు ఎవరిటివారు ఎక్కువ ప్రచారం చేసుకోవాలికదా!

రెన్యువల్ అప్లికేషనులు పంపండి

*

ఇందుమూలముగా మీ బాడుగ ముంయజమాన్యులకు తెల్పియుచేయడమేమనగా— పాప్పు అండి ఎస్టాబ్లిష్‌మెంట్సు ఆక్టుక్రింద 1967 సంగానకు రెన్యూయలు అప్లికేషనులు చలానుతోసహా, లేబర్ ఇన్‌స్పెక్టరు వారి కార్యాలయమునకు తే 30—11—74 ది లోగా పంపవలెను.

లేబర్ ఇన్‌స్పెక్టరు – నెల్లూరు.

నాయుడుపేట గ్రామపంచాయతి కార్యాలయము

టెండరు నోటీసు

తే 8—11—74 ది

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది, నాయుడుపేట గ్రామపంచాయతివారు యీ క్రింద కనుపర్చిన పనులు చేయుటకు మరియు వస్తువులు సప్లయిచేయుటకు టెండర్లు కోరడమైనది. టెండర్లు నిర్ణీత ధరావత్తు చెల్లించి తే 26-11-74ది 2 గంటలకు యీ క్రింది సంతకము చేసినవారికి దాఖలు పర్చుకోవలసినది. సదరు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 2-30 గంటలకు తెరవబడును. ఇతరవివరములు కానలసినవారు ఆఫీసు పనిచేయు వేళలలో తెల్సుకొనవచ్చును.

వ. నెం.	పనివివరము	ఎస్టిమేటు మొత్తం	ధరావత్తు మొత్తం
1)	స్పెషలురిపేర్లు కోటూరు అల్లెయ్య యింటి నుండి అంకమ్మ దేవాలయంవరకుగలరోడ్డు	1000-00	50-00
2)	డిటో శివాలయము రోడ్డు	1300-00	65-00
3)	డిటో అకుతోటవారిబిది	1500-00	75-00
4)	డిటో శంకరాపురంబిది	1800-00	90-00
5)	డిటో వెంకటేశ్వరబాకీసురోడ్డుపడమరబిది	2200-00	110-00
6)	డిటో వుప్పులయ్య ఇంటినుండి కళ్యాసు వరకు రోడ్డు	2500-00	125-00
7)	డిటో పంచాయతీఆఫీసు తూముప్రక్కన రోడ్డు 6 వ వార్డు అగ్రహారపేట రోడ్డు	3000-00	150-00
8)	డిటో కమ్యూనిటీహాలునుండి నది వరకు రోడ్డు అబిబ్ సాహెబ్‌పురం రోడ్డు	3000-00	150-00
9)	డిటో 3 వ వార్డులో 4 వ బిబ్ బిది	3200-00	160-00
10)	డిటో రావమ్మ దేవాలయము నుండి జి. సుబ్బారామయ్య యింటివరకు రోడ్డు	3200-00	160-00
11)	డిటో 3 వ వార్డు 2 వ బిబ్ రోడ్డు	3400-00	170-00
12)	డిటో 3 వ వార్డులో 3 వ బిబ్ బిది	3500-00	175-00
13)	డిటో 6 వ వార్డులో 1 వ బిబ్ బిది	4000-00	200-00
14)	డిటో బండిందొడ్డి బిది	4000-00	200-00
15)	డిటో మెయిన్ డ్రెయిన్	4000-00	200-00
16)	డిటో 6 వ వార్డులో 3 వ బిబ్ బిది	4200-00	210-00
17)	డిటో 3 వ వార్డులో 1 వ బిబ్ బిది	4300-00	215-00
18)	డిటో శంకరాపురంలో 1 వ బిబ్ బిది	4300-00	215-00
19)	డిటో 6 వ వార్డులో 2 వ బిబ్ బిది	4400-00	220-00
20)	డిటో చేమా రామయ్య యింటినుండి దస్తగిరిసాహెబ్ అంగడివరకుగలరోడ్డు	4500-00	225-00
21)	డిటో చర్చినుండి బరియంగ్రౌండు వరకు రోడ్డు	5000-00	250-00
22)	డిటో దింపుడుకళ్ళానునుంచి హిందువుల శ్మశానమువరకు రోడ్డు	5000-00	250-00

ఈ మెండరు

1)	కాళహస్తి రోడ్డునుండి హరిజనవాడ రోడ్డు వరకుగల రోడ్డుకు స్పెషలు రిపేరులు	8700-00	235-00

యండి. ఇన్స్పాయిల్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
నాయుడుపేట గ్రామపంచాయతి.

నర్సు కావలెను

ఎస్.ఎల్.సి. చదివి శిక్షణ పొందిన 30 సంవత్సరముల లోపు యువతి నర్సింగ్ అసిస్టెంటుగా పనిచేయుటకు కావలెను. నేరుగా డాక్టర్ కృష్ణమూర్తి B. SC., M.B.B.S మనుబోలువారిని సంప్రదించండి

పెన్ని వస్త్రములపై
5% నుండి 25% వరకు
తగ్గింపు

ఆథరైజ్డు డీలర్లు
మాడరన్ స్టోర్సు
ట్రంకురోడ్డు - నెల్లూరు

మావద్ద
అన్ని క్వాలిటీలలో
దోమతెరలు బెడ్‌షీట్లు
లభించును

వెల్లడి

నంది మల్లయ, ఘంటసింగనలచే రచింపబడిన వరాహ పురాణమును దొలత కందుకూరు వీరేశలింగం పంతులు 1904 లో ముద్రింపించిరి. ఆ తరువాత నిప్పటికి దాని ద్వితీయ ముద్రణ జరగలేదు. "ఇది శ పుస్తక పునర్ముద్రణము సేయందగిన యుత్తమకృతియని నన్ను ప్రోత్సహించుచు 4-10 74 టిన శ్రీ నిడుదవోలు వేంకటరావుగారు లేఖ వ్రాసిరి. శివుని వేడుకొని, వారియాశీస్సులతో విరాళ సేకరణకై మా సమీపగ్రామమైన తురిమెళ్ల నివాసిని శ్రీ మతి వల్లపరెడ్డి కామమ్మగారికి నివేదించుకొంటిని- సహకరింతునని తన సుముఖతను వెల్లడించినది. ఇట్టి దాతలందరను ఋణముల మూలధన ముతో పై గ్రంథ ముద్రణకు సహాయపడుదురని ప్రార్థించుచున్నాను.

ఇట్లు,
అల్లాడి వేంకటాద్రి,
ఆంధ్ర పండితుడు,
జిల్లాపరిషదున్నతపాఠశాల,
జగదర్తి
కోవూరుతాలూకా, నెల్లూరుజిల్లా

కోవూరు డి మున్సిఫ్ కోర్టులో
ఇ. పి. 137/73 ఒ. ఎస్. 78/68

బ్రహ్మాండం బుల్లెమ్మ -డి. హో.
సయ్యద్ ఖాదరున్నీసా ఉరఫ్ బీబీజాన్-
-జె. డి.

సయ్యద్ ఖాదరున్నీసా, ఉరఫ్ బీబీజాన్ W/O అక్బరసాహెబు, ప్రస్తుతం నెల్లూరు నివాసిని.

ఈ నెంబరు డిక్రీదారీగాను వాదినుండి అమలు జరుపుతున్న దరఖాస్తులో డార్జీ ఆస్తిని యిచ్చి ఆ పత్రముమీద ఆక్షేపణలు నిమిత్తం 4-12-74 తేదికి వాయిదా వేయబడియున్నది. అదినం ఉదయం 11 గంటలకు పై కోర్టులో నీవు హాజరై యుండుగల ఆక్షేపణలను తెలుపుకోవలసింది.

వాయిదా తేది : 4-12-74

—**W. సుబ్రహ్మణ్యం,**
పిటిషనరు వకీలు

జౌలిమ్ లోషన్

గజ్జి తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును

ORIENTAL CHEMICAL WORKS
RAO (INDORE)

శ్రద్ధాంజలి

సాత్ మోపూరు, వాణిశ్రీ జిల్లా పరిషత్ హైస్కూలులో ఉపాధ్యాయులుగా నున్న శ్రీ ఎ. అర్జునరావు, బి. ఎస్‌సి.,బి.ఇడి. 8-11-74 తేది అకాలమృతులైనారు. 30 సంవత్సరములకే అమరులైన వారి ఆత్మకు శాంతి కలగాలని కాంక్షిస్తూ, అశ్రుపూరిత నయనాలతో శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

ఇట్లు,
పి. వి రత్నం, బి శ్రీనివాసులు
కె. శ్రీనివాసులు. కె. పరంధామయ్య, కె. మల్లిఖార్జునరావు
సాత్ మోపూరు
నెల్లూరుజిల్లా.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో
ఇ. పి. 265/73 ఒ. ఎస్. 174/72

బి. వి. సుబ్బారావు -వాది
వి. రంగనాయకమ్మ -ప్రతివాది.

—వేలం నోటీసు—

పై ప్రతివాది తాలూకు యీ క్రింది షెడ్యూలు ఆస్తిని పై కోర్టువారియొక్క బహిరంగముగా తే 9-12-74 ది వేలం వేయబడును.

—షెడ్యూలు—

నెల్లూరు రిజిస్ట్రేషను డిస్ట్రిక్టు యిలాకా గూడూరు సబ్ రిజిస్ట్రారులో చేరిన నెల్లూరు తాలూకా మనుబోలు గ్రామంలో యీ ప్రతివాదికి హక్కు అనుభవంగల స్థిరాస్తి షెడ్యూలు : [తూ] శ్రీ విరదవోలు హనుమంతరావుగారి ఖాళీస్థలం [ద] శ్రీ దూబగుంట కృష్ణమూర్తిగారి యిల్లు, [ఉ] శ్రీ విరదవోలు హనుమంతరావుగారి యిల్లు, [ప] శ్రీ దూబగుంట కృష్ణమూర్తిగారి ఖాళీస్థలం. యీ హద్దులలోని వార్డు నెంబరు 6 డోర్ నెం 41 రు గల పెంకుటిల్లు షుమారు 6 అంకణములున్నూ, యిందులోని ఖాళీస్థలం షుమారు 8 అంకణములున్నూ యిందుకు సంబంధించిన యావత్తు హక్కు బాధ్యతలు.

వాది క్రయం : రూ 1500
అమీనా క్రయం : రూ 2500

మనుబోలు గ్రామపంచాయతీ యింటి పన్ను రూ 13-57 లకు లోబడి వేలం జరుపబడును.

—సర్వేపల్లి మల్లికార్జునశర్మ,
వాది అడ్వకేటు.

నెల్లూరు జిల్లా అఫిషియల్
రిసీవరుగారి కోర్టులో
కావలి సబ్ కోర్టు ఐ. పి. నెం. 9/69

శ్రీ అద్దంకి తిరుమల వెంకటనాథాచార్యులు తండ్రి తాతాచార్యులు, నాయుడుపాళెం, కోవూరుతాలూకా. —యిన్‌సాల్వెంటు,

పై నెంబరులో యిన్‌సాల్వెంటు వల్ల రావలసిన బాకీలకు అయా క్రెడిటర్లు తమ బాకీ రుజువుపత్రములను ఈ ఆఫీసులో 30-12-74 తేది లోగా దాఖలు చేసుకొనవలయును. అట్లు దాఖలుచేసుకొనని బాకీదార్లకు వాటాపై పంచియివ్వబడదు.

—డి. దలపతిరావు,అఫిషియల్ రిసీవరు.

మినిపొయమ్

[4వ పేజీకొరవ]

దూరి లొట్టలు వేసే వ్యక్తి, తన భార్యను మరొకడు అదేవిధంగాచూస్తే సహించలేడు. జాతిలో రాజ్యం చేస్తున్న గురిగింజ మనస్తత్వం ఎత్తిచూపడమే పై పద్యం లక్ష్యం. ఆత్మవిమర్శన మన జాతీయులలో అణగారిపోయింది. పరదోషాన్వేషణ పరాకాష్ఠనందుకుంది. వాట్ ఏ ఫాల్ మై కంట్రీమెన్!

తాత ఆస్తి యిచ్చాడు
నాన్న యిల్లు కట్టాడు
మామ పిల్లనిచ్చాడు
భార్య బిడ్డల్ని కన్నది
నేను మాత్రం అలా.........

అని మరొక యువకుడు నిరుద్యోగి నిస్పృహ, యతను,అలసత్వాన్ని బొమ్మకట్టి చూపాడు పై పద్యంలో. ఎవరెవరో ఏమేమో చేసి పెట్టారు; తానుమాత్రం ఏమీచేయలేదు చేయగలిగిందేదీ? చేయాలన్నా మార్గమేదీ? నిరుద్యోగం ఈదేశాన్ని బాధిస్తున్న మరొక పెద్ద సమస్య. చిన్న మాటల్లో ప్రతిభా వంతంగా చెప్పాడీ యువకవి.

'ఎవరు నీవు?'
'దేవుణ్ణి'
'ఏమిటి నీ గొప్ప?'
'దశావతారుణ్ణి'
'పోదూ! నేను నటుణ్ణి
సహస్రావతారుణ్ణి' —స నా.రా.

దేవుడున్నాడా? ఉంటే వాడికి గొప్పతనముందా? అనేవికావు ప్రశ్నలు. దేవుడంతటివాణ్ణికూడా తిరస్కరించే అహంభావం మన యువతరంలో నెలకొనివుండే అనేది బాధ.

ఫ్యాన్ తిరిగేటప్పుడు
బండిబయలుదేరేటప్పుడు
రైలు కూసినప్పుడు
బస్సు కేకేసినప్పుడు
వినిపిస్తుంది ధ్వని
బల్బువెలిగేటప్పుడు రాదు ధ్వని
అది తెలిసినప్పుడే మానవుడు జ్ఞాని!
—ఎస్. ఆదినారాయణ

ఇట్లా చెప్పుకు పోతుంటే ఎన్నైనా చెప్పవచ్చు. యువకుల నుండే వుదాహరణలు తీసుకోవడం జరిగింది. ప్రసిద్ధులైన కవులుకూడా మినీపొయమ్స్ రాశారు. రాస్తున్నారు.

దాశరథిగారు సెటైర్‌నిమినీపొయమ్‌లో మేళవించి భావానికి శాశ్వతత్వం చేకూర్చారు క్రింది పద్యంలో—

మళ్ళీ పదవి వచ్చిందని
గుళ్ళోకెళ్ళాడు అమాత్యుడు
మళ్ళీ అమాత్యుడొచ్చాడని
గుళ్ళోంచి వెళ్ళాడు దేవుడు
అప్పుడూ మూగారు జనం
ఇప్పుడూ మూగాము మనం
నాడు దర్శించారు వినాయకుణ్ణి
నేడు దర్శించాము నాయకుణ్ణి

'ఫలిస్తుంది శ్రమ' - అంటున్నాడు
భజనపరుడు
'శ్రమే ఫలితం' - అంటున్నాడు
అమాత్యవరుడు.

మహాకవి శ్రీ శ్రీ గారీనాడో మినీ పొయమ్స్ రాశారు. మహాప్రస్థానంలో—

నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నే నెగిరితే
నిబిడాశ్చర్యంతో వీరు-
నెత్తురు కక్కుకుంటూ
నేలకు నే రాలితే
నిర్దాక్షిణ్యంగా వీరే,

మనలో తరాలనించి జీర్ణించి వున్న ఒక జాడ్యాన్ని, మౌఢ్యాన్ని, మనస్తత్వాన్ని మహాకవి మహత్తరంగా చెప్పారు.

ఆంగ్లంలో రాబర్ట్ బ్రౌనింగ్‌వంటి కవులు విశేషంగా మినీపొయమ్స్ రాశారు. ఆంగ్ల సాహితీ ప్రభావం తెలుగు సాహిత్యం మీద ఎంతైనావుంది. అది మన కవుల ఆలోచనా విధానాన్ని మార్చింది. కవితా స్వరూపాన్ని స్వభావాన్నికూడా మార్చింది. కాని మినీపొయమ్ మాత్రం ఆ ప్రభావం వల్ల తెలుగులోకి వచ్చిందని నేను అనుకోవడంలేదు. ఆలోచించి చూస్తే మన చాటువుల్లో చాలభాగం మినీపొయమ్స్ కావా?

అయితే యిప్పుడువస్తున్న మన యువకవుల మినీపొయమ్స్ విషయంలో మన మొక నిజాన్ని ఒప్పుకోక తప్పదు. ఏకొద్ది పద్యాల్లోతప్ప కవితాశిల్పం కొరవడుతుంది. ప్రోసిండి. సూటిగా పాఠకుడి మస్తిష్కంలోచేరి ఆలోచన ప్రేరేపించడమే కదా ఈనాడు మనం కోరుకుంటున్న కవితా ప్రయోజనం!

—

రమణారెడ్డి

(9వ పేజీకొరవ)

తెరకుతెచ్చి, రమణారెడ్డి చేత గిరీశం వేయిస్తే బాగుంటుందనిపించేది. గిరీశం పాత్రకు ప్రాణప్రతిష్ఠచేయగల సామర్థ్యం రమణారెడ్డి ఒక్కడికేవుంది. 'డామిట్ కథ అడ్డంతిరిగింది'—అనేమాటని మనం రమణారెడ్డి మాదిరే పోల్చుకుంటాం. పదిపన్నెండేళ్ళక్రితం బి. యన్. రెడ్డి వంటి ప్రతిభాశాలి చేసివుండాల్సిన ప్రయత్నమిది.

రమణారెడ్డిని గిరీశం పాత్రలో చూచే అదృష్టం తెలుగుప్రేక్షకులకు కల్గలేదు; ఆయన్ను ఆపాత్రలో ఊహించుకోవడమే మనకు మిగిలింది!

—

చిత్రజగత్

చిల్లర దేవుళ్ళు

దాశరథి రంగాచార్యులు రాసిన 'చిల్లర దేవుళ్ళు' చాలా మంచినవల. తెలంగాణా పోరాటానికి,జాగీర్దారీల పెత్తనంక్రింద నలిగిపోయిన గ్రామికజన జీవితాలకు అది యథార్థప్రతిబింబం. తెలంగాణావ్యావహారిక భాషలో అతి సహజంగాసాగిన రచనఅది. ఇటీవలకాలంలో అంత మంచి రచన రాలేదన్న పేరు తెచ్చుకున్నది; సాహిత్య అకాడమీ బహుమతికూడా పొందింది.

అనవలను శ్రీ కాకతీయ పిక్చర్సువారు అదేపేరుతో తెరకు అనువదిస్తున్నారు. దర్శకుడు టి. మాధవరావు.

'చిల్లరదేవుళ్ళు'లో తెలంగాణాభాష పతివంగాకన్పిస్తుంది. అదే అనవల ప్రత్యేకత. చిత్రంలోనూ ఆ ప్రత్యేకతను నిలిపితే నవలకు న్యాయం చేసినట్లవుతుంది. సాధారణంగా మన చిత్రాల్లో మాండలిక భాష హాస్యానికిమాత్రమే వుపయోగించుకుంటున్నారు.

'చిల్లరదేవుళ్లు' తెలంగాణా యాసను యథాతథంగా అందిస్తుందని ఆశిస్తాం. పైగా చిత్రానికి మాటలు రాస్తున్నదికూడా రంగాచార్యులే గనుక నవలలోని జీవం చిత్రంలోనూ పోషాడని ఆశించవచ్చు.

ఈ చిత్రంలో మరొక విశేషం—కొత్త నటులు. వినయకుమార్, రామకృష్ణరావు, కుమారి ఉమాభారతి అనే కొత్తవార్ని ఈ చిత్రం పరిచయం చేస్తుంది. పాతవాళ్ళు: ప్రభాకరరెడ్డి, త్యాగరాజు, సావిత్రి, కాంచన,రమాప్రభ, సంగీతం:మహదేవన్. ఆత్రేయ రాసిన రెండుపాటలు ఇటీవల చిత్రించారు. దాశరథి, సినారెకూడా పాటలు రాస్తున్నారు.

నెఫ్జా పోటీలు

'నెఫ్జా' పదకొండో నాటకకళాపరిషత్తు ఫిబ్రవరి 15 నుండి 20 తేదిదాకా నెల్లూర్లో జరుగుతాయట. ఈసారి ఉత్తమనాటకానికి వెయ్యిన్నూటపదహార్లు, ద్వితీయబహుమతి అర్థవెయ్యిన్నూట పదహార్లు బహుకరిస్తారట. ఉత్తమనాటికకు కూడా రు. 508 ఒట. డిసెంబరు 9 తేదిలోగా దరఖాస్తులు పంపుకోవాలి. వివరాలకు నెఫ్జా, లీలామహల్ ప్రక్కన, నెల్లూరు- అని ప్రకటిస్తున్నారు.

ప్రయాణంలో ప్రమాదం!

సినిమాపేరుకాదు; సినిమా తారలకు జరిగిన ప్రమాదం! 15 తేది తెల్లవారుఝామున నటుడు, నిర్మాత బాలయ్య, నటి ప్రభ, జామెతల్లి, మరొక చిన్నతార సుజాత, ఆమె భర్త మద్రాసునుండి శ్రీశైలం వెళ్తుండిన కారు నెల్లూరు సమీపంలో ప్రమాదానికి గురిఅయింది. మద్రాసువైపు వెళ్తుండిన లారీ తారలకారును ముద్దు పెట్టుకుంది. అందరికీ చిన్నచిన్న గాయాలు తగిలాయి.

ఈ ప్రమాదం నెల్లూరు- వెంకటాచలం మధ్య జరిగింది. బాలయ్య కారుకంటే ముందు మరొక కార్లో నటులు చంద్రమోహన్, రావుగోపాలరావు వగైరాలు వెళ్ళారట. వాళ్ళు క్షేమంగా దాటుకున్నారు.

గాయపడిన తారలు, నెల్లూరు పెద్దాస్పత్రిలో చేరారు. స్వల్పగాయాలే గనుక సరిపోయింది.

దెబ్బలు తగిలి వాళ్ళ బాధ పడుతుంటే వాళ్లను చూడ్డానికి జనం తండోపతండాలుగా ఆస్పత్రిమీద పడ్డారు. పోలీసులు కూడా రావల్సివచ్చింది! మన పెద్దాస్పత్రి రెండురోజులు సినీజీవులను సేవించి తరించింది!

— —

కొత్తకాకర

(4వ పేజీకొరవ)

కాకరపిందెలు వచ్చినప్పటి నుండి అతి శీఘ్రముగా పెద్దవౌతాయి. అందుచేత అదనులో పిందెకోయుటకు తగినశ్రద్ధ వహించుముగా కోయకుండా 18 నుండి 20 రోజుల వరకూ వుంచినట్లయితే అవి పండిపోయి, కూరకు పనికిరావు. తయారైన కాకర కాయలను ప్రతి మూడు లేక నాలుగు రోజులకొక పర్యాయము కోస్తూవుండాలి.

అర్కహరిత్ రకం కాకర ప్రతి హెక్టారుకు సుమారు 130 క్వింటాలుల పంటనిస్తుంది.

చీడలు, తెగుళ్ళు

కాకర ఈగ.— కాకరపువ్వులనుండి పిందెలు ఏర్పడే సమయములో ఈపిందెల చర్మపు క్రిందిభాగములో కాకర ఈగ గ్రుడ్లను పెట్టుతుంది. క్రమముగా ఈ గ్రుడ్లనుండి వెలువడిన పురుగులు కాయలోపలిభాగములో పెద్దవౌతాయి. కాకర పాదులు పూత ప్రారంభించినప్పటినుండి 0.1 శాతము సెవిన్‌ను 15 రోజులకొక పర్యాయముచొప్పున 3 పర్యాయములు పిచికారిచేసినట్లయితే కాకర ఈగ దాడినుండి పంటను కాపాడవచ్చును. సెవిన్‌ను ఈ విధముగా పిచికారి చేయుటవలన హెక్టారుకు అదనముగా రూ. 4601 ఆదాయము లభించునట్లు తేలింది.

కాకర బూజుతెగులు:—ఇది కాకర ఆకులను తిని, పాదులకు విపరీతమైన నష్టమును కలిగించుతుంది. 0.1 శాతము లిండేన్ డెస్టులో పొడరును చల్లుటద్వారా పిటదాడినుండి కాకరపాదులను కాపాడవచ్చును.

పచ్చ పేనుబంక: కాకరతీగలలోని రసమును పీల్చి, ఆ పాదులకు ఎంతో నష్టమును కలుగజేస్తాయి. 0.2 శాతము మెలాథియాన్‌ను 15 రోజులకొకపర్యాయము చల్లుటద్వారా వీటిని అరికట్టవచ్చును.

—ఐ. సి. ఎ. ఆర్

—

జిల్లావార్తలు

[1వ పేజీకొరవ]

వించడం దిమ్మెలను మీరు గౌరవించుకో వడమే పేద, మధ్య తరగతి రైతాంగానికి మరింత సేవచేయడానికి పరమేశ్వరుడు నాకీ మంత్రిత్వాన్ని ప్రసాదించాడు. మీ అందరి విశ్వాసంతో, భగవంతుని అనుగ్రహంతో దయ్యాలతాలూకు వైభవ పువ్వమానికి మేము, మా కుటుంబీకులము బలిగాకుండా బయటపడ్డాము — ఇది మంత్రి వెంకటరెడ్డిగారి మాటలు.

శ్రీ బెజ్జ రామచంద్రారెడ్డి ఆహూతు లందరికీ వందనాలు చెప్పాడు. శివారెడ్డి మంత్రికి పద్యాలు చదివించాడు — పైసా ఖర్చు లేకుండా!

బెట్టోరు ముందుకొస్తే,
వట్టిబడితే ముంగమూరు, పనిలోదిగితే
ఘట్టిప్పలు నిడిమూసిలి
దిట్టసహోదర్లు, యింకచెప్పాలంటా!

• • •

13 తేది దగదర్తిలో మంత్రి వెంకన్నకు టీపార్టీ, సన్మానం జరిగాయి. ముప్పా వెంకటసుబ్బానాయుడు, తాళ్ళూరు రమణయ్యనాయుడు బ్రహ్మాండంగానే చేశారు. రైతులంతా ఐక్యంగా వుండాలని ప్రబోధించారు మంత్రిగారు. శ్రీ బెజవాడ దశరథరామరెడ్డి, శ్రీ కంచర్ల శేషయ్యనాయుడు వుపన్యసించారు.

మంత్రి మునుస్వామి

సర్కసువాళ్ళు పబ్లిసిటీకోసం ఏనుగ గున్నల్ని ఊరంతాతిప్పి జనాన్నాకర్షిస్తుంటారు. ఆ ఊరేగింపునుబట్టి తమ సర్కస్ గొప్పతనం జనం ఊహించుకోగలరని వాళ్ళట్లా చేస్తుంటారు. సరే, అదివ్యాపారం; దానికి ప్రచారం ప్రాణం. కానీ మన రాజకీయ నాయకులుకూడా రాను రాను అదే వరుస నేర్చుకుంటున్నారు! మంత్రినో గింత్రినో పిల్చుకొచ్చి, 'షో' లు ఏర్పాటు చేయించి, పనివున్నా లేకున్నా తమకు ముఖ్యమైన ప్రాంతాల్లో తిప్పి, తప్పెట వాయించుకుంటున్నారు. ఈమాట ఏ ఒక్కరినో ఉద్దేశించి అంటున్నదికాదు; అందరూ అన్నివర్గాలవారూ ఇదేఆట నేర్చుకొన్నారు.

ఆనం మంత్రి ఊహూరా తిరుణాలచేసి అట్లా వెళ్ళాడోలేదో, ఇట్లా చేపలమంత్రి శ్రీ దామోదరం మునుస్వామిని దిగుమతిచేశారు. మంత్రిలంటనేది మంత్రులతోసమానంగా చెలామణి అవుతూందిగనుక అందులో ఒకరికొకరు తీసిపోరని ఇరువర్గాలవారూ నిరూపించుకుంటూ మనకు కాలక్షేపం (లేదా కాలహరణం) కలిగిస్తున్నారు.

కాకతాళీయమో, లేక ఉద్దేశపూర్వకమేనోగాని రెండుగ్రూపులూ కపాడిపాళెం మీద పడ్డాయి. 14 తేది నెహ్రూ జయంతి కపాడిపాళాన్ని ఎన్నుకుంది-జిల్లా కాంగ్రెసువర్గం. మంత్రి ఆనం వెంకటరెడ్డిగార్ని తీసుకెళ్ళి పీరులు దిమ్మదమనే కంతి శుదువు కార్యక్రమంజరిపి, వుపన్యాసాలిప్పించారు. వెంకటరెడ్డిగారు స్థానిక శాసనసభ్యుడు, జిల్లామంత్రిగనుక; నెహ్రూ జయంతి హరిజనవాడలో జరపడంలో ప్రత్యేకత వుంటుందిగనుక కపాడిపాళెను ఎన్నుకున్నారనుకోవచ్చు.

జి. వ. చేర్మన్ మేగోరెగారక్కూడా కపాడిపాళెంమీదనే ఎందుకు కన్నుపడిందో అర్థంకాదు. 17 తేది చేపలమంత్రి శ్రీ మునుస్వామిని కపాడిపాళెంకు పిల్చుకపోయి సభపెట్టించాడు—హరిజన మంత్రి అనే కారణమొకటుందికదా! మంత్రిగారు పారిశుద్ధ్యంగురించి లెక్చరిచ్చాడు; వీధులు గలీజుగావున్నందుకు కష్టపడ్డాడు. పాకలు తమ హక్కులు గుర్తించి, పోరాడాలని ఉద్బోధించాడు. ప్రజాప్రతినిధులుకూడా తమ బాధ్యతలు గుర్తించాలని హెచ్చరించాడు. మంత్రిగారు పాళెంలోని చేపల మార్కెట్‌కూడా సందర్శించారు— చేపల మంత్రికదా! సభలో మేగోరె శ్రీ కె. వి. ఆర్, ఉభయభాషా ప్రవీణుడు శ్రీ మరుపూరు కోదండరామరెడ్డి వగైరాలు ప్రసంగించారు.

• • •

మంత్రి మునుస్వామి 17తేది ఉదయం నెల్లూరు-లేక్‌వ్యూ కాలనీలో 'ఇటీ వాసుల సంఘా'న్ని ప్రారంభించి, అక్కణ్నుంచి సంగంవెళ్ళి, హరిజనవాడలో కరెంటు మోటారుకు స్విచ్‌నొక్కారు. పెన్నయేటి పొరంబోకుభూమి షుమారు 200 ఎకరాలు సాగుకు లాయికీ అయివుంది అందులో కొంతభాగం వెంటనే సాగుచెయ్యడానికి ఈమోటారు కొనిచ్చింది సంక్షేమశాఖ. మంత్రిగారు 43 మంది బెస్తవారికి నైలాన్ నూలు పంచిపెట్టారు.

తర్వాత పంచేడు హరిజనవాడలో మందిరానికి పథకానికి పునాదిరాయి; బుచ్చి హరిజనవాడలో సమాజ కేంద్రభవనానికి రిబ్బన్ కత్తిరింపు; రేబాల హరిజనవాడలో అదేభవనానికి పునాదిరాయి.

• • •

17 సాయంకాలం వి. ఆర్. కాలేజి మైదానంలో గ్రామీణటోనల్ ఆటలపోటీల్లో గెలుపొందినవారికి మంత్రిగారు బహుమతులిచ్చారు. కాలేజీల్లో, స్కూళ్ళలో ఫుట్‌బాల్ మాదిర్నే హ్యాండ్‌బాల్ ప్రవేశ పెట్టాలని స్పోర్ట్సుకౌన్సిల్ అనుకుంటుందన్నారు. కలెక్టరు శ్రీ ఎం. వి. ఎస్. ప్రసాదరావు అధ్యక్షించారు; డి.ఇ.ఓ శ్రీ సి. ఎస్. వెంకటసుబ్బారెడ్డి స్వాగతించారు.

నెల్లూరు, ఒంగోలు, గుంటూరు, కృష్ణా జిల్లాలనుంచి దళజట్టీములు ఈ పోటీల్లో పాల్గొన్నాయట. ఫుట్‌బాల్లో నెల్లూరుషష్టు; కుస్తీలో ఒంగోలు, నెల్లూరు పంచుకున్నాయి. కబాడి, కోకో ఒంగోలు కొట్టుకపోయింది. స్త్రీల పోటీల్లో ఒంగోలుకు కబాడీలోను, కృష్ణాకు కోకోలో ప్రథమ బహుమతులొచ్చాయి. ఆడవాళ్ళ ఆడాల్సిన ఆటలేనా ఇవి?

• • •

18 తేది జి. వ. హాల్లో క్రైస్తవుల సభలో మంత్రి ప్రసంగించాడు. క్రైస్తవులుగా మారినవారికి షెడ్యూల్డుకులాలతో సమానంగా రిజర్వేషన్లు వగైరా సదుపాయాలు కల్గించేందుకు కృషిచేస్తానన్నారు మంత్రి. క్రైస్తవసంఘాధ్యక్షుడు శ్రీ కె. రాజరత్నం అధ్యక్షించిన ఆ సభలో ఎం. ఎల్. ఎ శ్రీ ఒరేపల్లి వెంకటసుబ్బయ్యాదులు మాట్లాడారు.

తర్వాత మంత్రిగారు సంతపేట చెంగన్న హాస్టలుసందర్శించి, వార్డెన్లసభలో ఉపన్యసించారు. వార్డెన్లు, మేట్రన్లు తమజీతాలు పెంచాల్సిందిగా కోరారు; మంత్రిగారు ప్రయత్నిస్తామన్నారు.

• • •

తర్వాత గూడూరు వెళ్ళి, సమితికార్యాలయంలో బలహీనవర్గాల సభలో పాల్గొన్నారు మంత్రిగారు. శ్రీ మేగోరె అధ్యక్షించారు. అయ్యపరెడ్డిపాళెం, గొల్లపల్లికి చెందిన 48 మంది హరిజనులకు మంత్రి పట్టాలు పంచిపెట్టారు. సమితి రాజా శ్రీ సి. సి.ఆర్. గోపాలరెడ్డి, శ్రీ ఒరేపల్లి, శ్రీగౌస్‌బాషా వగైరాలుపన్యసించారు.

మోమిడిలో 93 మంది హరిజనగిరిజనులకు పట్టాలు పంచి, మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ వేమారెడ్డి రామచంద్రారెడ్డి తేనీరు సేవించి, వరగలి, గుమ్మళ్ళదిబ్బలో వట్టుపువారికి ఉపన్యాసాలిచ్చి, రాత్రి 'యాంగలర్స్ పారడైజ్'లో విందారగించి, మద్రాసు వెళ్ళారు మంత్రి మునుస్వామి

వెంకటగిరి ఆస్పత్రి

గోషా ఆస్పత్రి కొంతంది గోష్ఠావుంది డాక్టరమ్మమీద ఆజమాయిషీ ఎక్కువగా వుంది. ఆమెమీద పై అధికార్లకు పిటీషన్లుకూడా పోయినట్లున్నాయి.

వైద్యవృత్తి పవిత్రమైంది; పూర్వపుణ్యవిశేషంతో లభ్యమయ్యేది డబ్బు కక్కుర్తితో అటువంటివాన్ని డాక్టర్లనేవాళ్ళు (అందరూ కాదనుకోండి—ఎక్కువమంది!) దిగజార్చివేస్తున్నారు, ఆ ప్రతిష్ఠ తెస్తున్నారు మానవతవుండవలసినచోట చోపిడి చోటుచేసుకుంటే ఏంచేయను?

• • •

టపేటలో కలరా వ్యాపించివుంది 13 మందికి తగిలింది. అందులో 6 వ తరగతి హాస్టల్ విద్యార్థి హరిజనబాలుడు దావాలి ఈశ్వరయ్య (12) 16 తేది చనిపోయాడు

ఈచావు కలరావల్లకాదని, అపరిశుభ్రమైన ఆహారంవల్ల జరిగివుంటుందంటాడు డాక్టరు జనార్దనరెడ్డి.

రాపూరు ఎన్నిక

15 తేది జిల్లా గ్రంథాలయసంస్థ సభ్యుని ఎన్నికలో శ్రీ వల్లూరు శేషారెడ్డి (గిద్దలూరు సర్‌పంచ్), శ్రీ యేటూరు వెంకటకృష్ణారెడ్డి (రాపూరు సర్‌పంచ్) మధ్య పోటీ జరిగి, 13 ఓట్ల తేడాతో శేషారెడ్డి ఎన్నికైనాడు. శేషారెడ్డికి 38 మంది, కృష్ణారెడ్డికి 25 మంది సర్‌పంచ్‌లు ఓటుచేశారు ముందు చెప్పినమాట ప్రకారం కృష్ణారెడ్డి తన ఓటును శేషారెడ్డికిచ్చాడట. శేషారెడ్డి ఆనం వర్గీయుడుగా, కృష్ణారెడ్డి ఎం. ఎల్. ఎ. నువ్వుల వెంకటరత్నంనాయుడు వర్గీయుడుగా పేర్కొంటున్నారు. వర్గం ఏదైనా కావచ్చుగాక; గ్రంథాలయసంస్థకు పట్టి శ్రద్ధయైన శేషారెడ్డి ఎన్నిక ఉచితంగా వుందని చెప్పాలి!

ఊన్నమాట

(3వ పేజీకొరవ)

చిరుద్యుదులకు గురికావలసి వస్తున్నది. అడిగాకనే కోపంతో కోరిన నెంబరు ఎంగేజ్డ్ అనో, ఔట్ ఆఫ్ ఆర్డరనో తెగగొట్టినట్టు చెప్పి కపేమని పెట్టేస్తారు! అందరూ ఈవిధంగా చేస్తున్నారని ఆరోపించలేము; కాని ఎక్కువమంది యీ విధంగా వ్యవహరిస్తున్నారు.

ఇది ఆపరేటర్ల నిర్బాధ్యతా, లేక ఎక్స్ఛేంజిలోవుండే వసతులంతంతమాత్రమా అనేదికూడా నాకు తెలియదు. మొన్నొక నెంబరడిగితే— "మళ్లీ అడగండి; కార్డులు లేవు" అని చెప్పాడు ఆపరేటరు. ఐదునిమిషాల తర్వాత అడిగితే నంబరు యిచ్చాడు. దీన్నిబట్టి పరికరాలకొరతకూడా ఎక్కువగా వున్నట్టు స్పష్టమవుతుంది. కార్డులు చాలినన్ని లేవనేది చాలాకాలంగా చెప్తున్నారు. ఆ లోటును తీర్చేప్రయత్నం కనపడదు కార్డులకొరత, ఆపరేటర్ల కొరత; వారి అశ్రద్ధ, అలక్ష్యం తోడయ్యేసరికి టెలిఫోన్ వాడకందార్లలో అలజడి ఎక్కువైపోతున్నది. ఎక్స్ఛేంజి నుండి ఒక్కోసారి పదినిమిషాలపాటుకూడా జవాబులేకుంటే, టెలిఫోన్ ప్రయోజనమేమిటి? మరీ రాత్రిపూట టెలిఫోన్ ఎక్స్ఛేంజి నిద్రపోతున్నదా అనిపిస్తుంటుంది!

'ఆర్డర్'లో వున్న ఫోన్లకంటే 'అవుటాఫ్ ఆర్డర్' ఫోన్లసంఖ్యే ఎక్కువగా వున్నదా అనిపిస్తుంది. నిర్వహణ చాల అధ్వాన్నంగా వుంది. చెడిపోయిన ఫోన్లను బాగుచేయించుకోవడానికి గోడెక్కి తగాదా చేయవలసివస్తున్నది. సిల్పంది తక్కువని మేమనుకోము; రాత్రనను, తమ్మార్ని గుర్తించి పనిచేసేవారు తక్కువనుకోవడం పొరపాటు కాదేమో ననిపిస్తుంది ఈ పరిస్థితి మారదా? దీనిని దక్కించేవారులేరా? జిల్లాలో చాలా ఎక్స్ఛేంజిలున్నాయి. ఒక్క లైనూ ఆర్డర్‌లో వుండదు కీలకరి ఎప్పుడూ ఇంతేనా? నెల్లూరు-కోవూరు లైను పడి 'ఎంగేజ్డ్' అనే జవాబు ఒకసారైతే, లైన్లు చెడిపోయాయనే సమాధానం నాలుగుసార్లుగా వుంటున్నది; ఇదియిట్లనే కొనసాగవలసిందేనా?

రేట్లు పెరిగిపోతున్నాయి; బిల్లులు అంది కాకుండాపోతున్నాయి; రాంగ్‌నంబర్లు మితిమీరిపోతున్నాయి. టెలిఫోన్ వాడకందారు ఏమిచేయాలో తోచనిస్థితిలో పడిపోయారు. ప్రభుత్వం ఈ పరిస్థితిని చక్కబెట్టుందా? లేక ప్రజలే చక్కబెట్టుకోవలసివుంటుందా? అని అడగవలసినదశ వచ్చింది. మన పార్లమెంటు సభ్యులు మంత్రి శంకర దయాళ్ శర్మనుండి దీనికి సమాధానం పొందాలి!

మామిడి తెగుళ్లు

(4వ పేజీ కొరవ)

రలి, మెత్తబడినట్లుచేసి వాటినిగూడ రాలిపోవునట్లు చేయును. అటుల పూర్తిగ నష్టముకలిగి చెట్టున ఒక్కకాయకూడ ఉండదు.

నివారణ

ఇది పూతపూయు సమయమునందు వచ్చును కనుక ముందుగనే సస్యరక్షణ చర్యలు తీసుకొనుట అవసరము.

డి. డి. టి. 50 శాతము ఒక పౌన్ను 1½ గాలను నీటిలో కలిపి చెట్టునకు 2 నుండి 4 గాలన్ల మందుద్రవమును స్ప్రే చేసిన తేనెమంచు పురుగును అరికట్టవచ్చును

పై చెప్పిన మందును పూతపూయుటకు ముందు, అనగా నవంబరు – డిశంబరులో ఒకసారి, పూతపూయునపుడు, అనగా డిశంబరు-జనవరిలో రెండవసారి, మరియు బాగుగా పూతపూసినపుడు, అనగా జనవరి ఫిబ్రవరిలో మూడవసారి స్ప్రే చేయవలయును. అటులచేయుటవలన పూర్తిగ ఈ పురుగును నివారించవచ్చును.

తేనెమంచు పురుగు వలన వచ్చు బూడిద తెగులును, ఆకుపై ఎర్ర మచ్చను (Mite) గంధకము 50 శాతము ఒక పౌన్ను 1½ గాలను నీటిలో కలిపి స్ప్రే చేసి నివారించవచ్చును. దానితోనె వచ్చు పాలెపురుగు, దీపపుపురుగు ఇతర పురుగులను కూడ, రోగారు ఒక పౌన్ను 4 గాలన్ల నీటిలో కలిపి లేక ఎండ్రిన్ 20 శాతముగాని లేక ఎండోసల్ఫాను 35 శాతముగాని ఒక పౌన్ను 3 గాలన్ల నీటిలో కలిపి లేక సెవిన్ 50 శాతము ఒకపౌన్ను 1½ గాలన్ల నీటిలో కలిపి స్ప్రే చేసి నివారించుకొనవచ్చును. పై చెప్పిన పురుగులు, తెగుళ్ళను ఈ దిగువ ఒప్పినట్లుగ మందువాడి నివారించుకొనవచ్చును:-

పూతపూయుటకు ముందు డి. డి. టి 50 శాతం మరియు రోగారుకాని కూడాకాని,లేక ఎండ్రిన్ 20 శాతముగాని లేక ఎండో సల్ఫాను 35 శాతముగాని లేక సెవిన్ 50 శాతముగాని కలిపి మొదటసారి స్ప్రే చేయవలయును. రెండవసారి డి. డి. టి. 50 శాతముకు మాత్రంగాని లేక గంధకము 50 శాతమునుకూడ కలిపికాని పూతపూయు సమయమునందు స్ప్రే చేయవలయును. మూడవసారి బాగుగా పూతపూసినపుడు డి. డి. టి. 50 శాతము మరియు గంధకము 50 శాతము కలిపి స్ప్రే చేయవలయును. మూడవసారి స్ప్రే చేయుట అవసరమును బట్టి చేయవచ్చును.

ఆరోగ్య సౌభాగ్యములకు మహిళలు ఆధారపడునవి.
ఆరోగ్య అనారోగ్య పరిస్థితులలో

లోధ్ర

గర్భపోషణకు సుఖప్రసవమునకు

గర్భరక్షక

వేవిళ్లకు మలబద్ధకమునకు

మాదీఫలరసాయనం

ప్రసవానంతరం బలమునకు క్షీరవృద్ధికి

సౌభాగ్యశుంఠి

72 సంవత్సరములకు పైగా ప్రసిద్ధినొందిన ఔషధములు

కేసరికుటీరం ప్రైవేట్ లి.,

మద్రాసు-14

ఏజంట్లు: సీతారామ జనరల్‌స్టోర్సు (విజయ్స్)

In the Court of the Subordinate Judge, Anantapur.

O. S. No. 32 of 1970

Between—

B. Parthasarathi Gupta —Plaintiff.

And

Vankadari Sesha Muniamma, Kasetti Lakshmidevamma— wife of Kasetti Bhimaiah, Guntakal, Vankadari Seshamaniamma, wife of Vankadari Subramanyam, Clerk, Corporation Bank (Canara Banking Corporation) Kasatti Akkamma, wife of Kasetty Basaiah. Guntakal. —Defendants.

The above suit filed for recovery of Rs. 24,960/- on the foot of a mortgage Dated 1-2-58 stands posted for your appearance to 28—12—74 at 10-30 a. m. In default of your appearance the matter will proceed exparte.

—G. R. Viswamurthy, Advocate for plaintiff.

In the Motor Accidents Claims Tribunal, Nellore

I. A. No. 169/74

Chennuru Sundara Rami Reddy —Applicant.

Vs.

E. Venu Naidu & another —Respondents.

To.

E. Venu Naidu, Owner of Car MSQ 7455, 10th Cross Road, Indira Nagar, Madras-4

—NOTICE—

Take notice that Petition under section 110-A (3) is filed in this Tribunal by the applicant and the same stands posted for notice to you to 4—12—74. You are hereby required to attend this Tribunal at 10-30 a. m. on the said day and make your objections if any, either in person or through an advocate, failing which the matter will be decided in your absence.

—P. Amarendra Reddy, Advocate for the applicant

నెల్లూరుజిల్లా, రాయలసీమ జిల్లాల
పారిశ్రామికవేత్తలకు

శుభవార్త!

ఫ్యాక్టరీలకు, గనులకు, రైసుమిల్లులకు, ఆయిల్ మిల్లులకు
అవసరమయిన

పవర్ కెపాసిటర్లు

అన్నిసైజులవి మావద్ద వున్నవి.
మంచిక్వాలిటి, సరసమైనధరలు (మద్రాసుకన్నతక్కువ)

మా ప్రత్యేకత

★ H. T. సప్లయి తీసుకొన్నవారికి పవర్ ఫ్యాక్టర్‌ను ఎక్కువ చేసి కరెంటుబిల్లులు తగ్గేవిధంగా సరియైన కెపాసిటర్లు ఫ్యాక్టరీలలో అమర్చబడును.

★ అన్నిసైజుల మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్ల రిపేరింగు, ట్రాన్స్‌ఫార్మర్ ఆయిలు ఫిల్టరేషన్ చేయబడును.

★ ఫ్యాక్టరీలకు సంబంధించి ఎలక్ట్రికల్ లేఔట్స్ (Layouts) డ్రాయింగులు తయారుచేసి యివ్వబడును.

★ మీ ఎలక్ట్రికల్ ఎక్విప్‌మెంటుకు సంబంధించిన అన్నిసమస్యల పరిష్కారములు సాంకేతికముగా మేము తోడ్పడగలము.

వెబర్ ఎలక్ట్రిక్ ప్రైవేట్ లిమిటెడ్

(కన్సల్టింగ్ ఇంజనీర్స్)
జిల్లాకోర్టు ఎదుట — అరబిందోనగర్
నెల్లూరు-3.

ప్రకటన

కోవూరుతాలూకా బుచ్చిరెడ్డిపాళెం కావు రస్తుకు ఓరువల్లి వీరయ్య తెలియచేయడ మేమనగా– మా కుటుంబము తాలూకా దేవస్థానము క్షేత్రియము భూమి మిగతా నేను సంపాయించిన భూములు నా స్వాధీనానుభవములో వుంటూవున్నది. మా నాయన ఓరువల్లి చిన్నసుబ్బయ్య మునలి వాడై మతస్థితిమాలేక అనవసరముగా అప్పులుతెచ్చుచు భూములను అన్యాక్రాంతము చేయుచలది యున్నాడు. అ యన చేయు అప్పులుకాని అన్యాక్రాంతములు గాని నన్నుగాని నా ఆస్థినిగాని బద్దగిం రవు అని చెప్పనేరవు.

ఓరువల్లి వీరయ్య

శ్రీ రామా ఫైనాన్సు కార్పొరేషన్

స్టోర్‌హౌస్‌పేట - నెల్లూరు.
బెనిఫిషియల్ -కం- సేవింగ్ స్కీము
29 వ డ్రా 21-10-74
708 మెంటా మాధవి – నెల్లూరు
475 సుంకు విశ్వనాధగుప్తా – తాడిపత్రి
882 గునుపూడి వెంకయ్య – సిద్ధీపురం
130 పి. ఎన్. సంతానంశెట్టి – చిత్తూరు
158 పి. విజయలక్ష్మి – లేబూరు

శ్రీ రా మా
స్మాల్ సేవింగ్ స్కీము
22 వ డ్రా 11–11–74
789 సి. వెంకటలక్ష్మమ్మ – నెల్లూరు
898 షేక్ అబ్దుల్ ఖాదర్‌సాహెబ్
నెల్లూరు.
—మేనేజింగ్ పార్టనర్.

టెలిగ్రామ్స్ : మిల్స్
ఆఫీసు : 249
హోమ్స్ మిల్ : 1249
రెసిడెన్స్ : 792

రైతులకు శుభవార్త

★

వేరుశనగకాయ, పిత్తనము
సరసమైన ధరలకు విక్రయించబడును.
రైతులు ఈ అవకాశమును వినియోగించుకొని
మాకు తోడ్పడ ప్రార్థన.

★

శివశంకర ఆయిలు మిల్

పాదర్తి ముత్యాలు అండ్ కో.,
వేరుశనగనూనె, ఆయిల్ కేక్ ఉత్పత్తిదారులు
కొబ్బరినూనె, ఆముదం విక్రేతలు.
స్టోన్‌హౌస్‌పేట – నెల్లూరు-2.

గొప్ప తగ్గింపు ధరలు

మంచి అవకాశం త్వరపడండి

అన్నిరకముల డి.సి.యం. వస్త్రములపై

10% తగ్గింపు

2-11-74 నుండి 30-11-74 తేది
వరకు మాత్రమే

పెరికాట్ సూటింగ్స్, షర్టింగ్స్, అందమైన చీరలు, టవల్స్, కాటన్‌కోటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్ మెటీరియల్స్ ఎన్నోరకములు గలవు

డి. సి. యం. షో రూం

ట్రంకురోడ్డు — నెల్లూరు
Phone : 1204

JIYAJEE FABRICS

ప్రత్యేక తగ్గింపు ధరలు

1-11-74 నుండి 30-11-74 వరకు
అన్నిరకముల వస్త్రములపై

10% తగ్గింపు

జియాజి సూటింగ్స్, షర్టింగ్స్, డ్రెస్ మెటీరియల్స్ అధునాతనమైన చీరలు ఎన్నోరకములుగలవు.

జియాజి సూటింగ్

మిల్స్ అఫ్రూవ్డ్ షో రూం (ఎయిరకన్డిషన్డ్)

టియారా (స్త్రీల ప్రత్యేక సెక్షన్)

ట్రంకురోడ్డు - నెల్లూరు.
Phone: 1204

Edited, Printed and Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press 170 Thipparajuvari Street, Nellore A. P